# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము ముప్పయి ఎనిమిదవ రోజు)

గురువారము, 14 సెప్టెంబరు, 1989

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్):— అధ్యక్షా, ఒక అమాయక స్త్రీని దుర్ఘటన నుండి అన్యాయం నుండి రక్షించాలి. పేపర్ లో కూడా వచ్చింది. సమాచార, పౌర సంబంధాల శాఖా మంత్రి శ్రీ వివేకానందగారు తన భార్యను విపరీతంగా బాధ పెడుతున్నారు. అధ్యక్షా, మీరు కాపాడవలసిన అవసరం వున్నది, వెంటనే ఆ స్త్రీకి రక్షణ యివ్వవలసిన అవసరం వున్నది. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి కూడా రెండు లెటర్స్ వ్రాశాము.

మిస్టర్ స్పీకర్:— విఠల్ రెడ్డిగారు ఎక్కడైతే చట్టం వర్తిస్తుందో, అక్కడ అసెంబ్లీ ఏమిచేయగలదు? మనం చట్టం కాదు కదా. ఎక్కడయితే స్త్రీకి యిబ్బంది కల్పిస్తారో, అక్కడ కొన్ని న్యాయసూత్రాలు వున్నాయి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:—అధ్యక్షా, మీ దృష్టికి తీసుకువస్తున్నాము. ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయంలో పూనుకోవాలి. మంత్రులు అయినప్పుడు ఆదర్శప్రాయంగా వుండవలసిన అవసరం వుంటుంది దీని విషయంలో మీరు దయచేసి చర్చకు అనుమతి యివ్వాలి.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్.టి. రామారావు):—అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యుల ఆవేదనను నేను విన్నాను. ఇప్పుడు వ్యక్తి కూడా దగ్గర లేడు. నేను ఆయనను పర్సనల్ గా—I will look into the matter and also take necessary action.

---

* An asterisk before the name indicates confirmation by the Member.

## సభా సమక్షములో వుంచిన పత్రములు

Mr. Speaker :—All the papers are deemed to have been laid and reports deemed to have been presented·

1. Copy of the 46th Annual Report for 1987-88 of Hyderabad Allwyn Limited together with audit Report and Comments of the C. & A.G. of India.
2. Copy of the A.P. Mandala Praja Parishads, Zilla Praja Parishads (Disqualification of President/Chairman or Member on the ground of defection) Rules 1989.
3. Copy of Annual Administration Reports for the years 1981-82, 1982-83 and 1983-84 of Andhra Pradesh State Road Transport Corporation.

## సభా సమక్షమునందు పెట్టిన పత్రము

## సభా కార్యక్రమ సలహా సమితి నిర్ణయాలు

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 13th September, 1989 in regard to the Business to be transacted in the Assembly.

| | | | |
|---|---|---|---|
| 15-9-1989 (Fr day) | Morning | 1. | The Hyderabad Pu'lic School (Taking over of Management) Bill 1989. |
| | 11-30 a.m to 1-30 p.m. | 2 | Private Members Bus ness. |
| | Evening | 1. | The Andhra Pradesh Mandala Praja Parishads, zilla P aja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandal, (Second Amendment) Bill, 1989. |
| | | 2 | The Andhra Pradesh Assigned Land (Prohib tion of Transfers) Amendment Bill, 1989. |
| | | 3. | The Andhra pradesh Mandal Praja Nyaya Parishads Bill, 1989. |
| | | 4. | The Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 1989. |
| | | | Discussion on increase of Prices o Essential Commodities. |

| | | |
|---|---|---|
| 16-9-1989 (Saturday). | Morning | 1. The Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 1989. |
| | | 2. The Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 1989. |
| | | 3. Government Bills. |

## విశేషాధికారాల సమితి నివేదిక

— ఎన్.జి.ఓ.ల నాయకులపై విశేషాధికారాల ఉల్లంఘన కేసుకు సంబంధించి.

Shri K. Hanmantha Rao (Nuz'vidu) :—Sir, with your permission, on behalf of the Chairman, Committee of Privileges, I beg to present :

"The 13th Report of the Committee of Privileges on the case relating to the breach of privilege against 3 N.G.Os. Leader on the shouting of slogans in the Assembly Premises on 16-3-1989 and non-compliance of orders of Hon,ble Speaker."

Mr. Speaker :—Report presented.xxxx

## విశేషాధికారాల సమితియొక్క నివేదికల అంగీకరణ

Sri K. Hanumantha Rao :—Sir, with your permission, on behalf of the Chairman, Committee of Privileges, I beg to move :—

"That the Eighth, Ninth, Tenth, Eleventh and Twelfth Reports of the Committee of Privileges presented to the House on 13-9-89 be adopted."

Mr. Speaker :—Motion moved.

The Question is :

"That the Eighth, Ninth, Tenth, Eleventh and Twelfth Reports of the Committee of Privileges present to the House on 13-9-89 be adopted.'

The Motion was carried and the Reports were adopted.

శ్రీ యస్. రాఘవరెడ్డి (నక్రేకల్) :— అధ్యక్షా, ఇప్పుడు తమరు ప్రివిలేజెస్ కమిటీయొక్క 11వ రిపోర్టును అంగీకరించారు. హౌస్ అంగీకరించింది.

ఆ అధికారిని పిలిచి మాట్లాడి, శిక్షను ఏరూపంలో అమలు జరుపుతున్నారు ?

మిస్టర్ స్పీకర్ :— దానికి వారంట్ ఆఫ్ ప్రొసీక్షన్ వుంది. దాన్ని ప్రొడ్యూస్ చేసి పంపిస్తారు. ఒక ప్రొసీజరు దానికి వుంది.

## ప్రభుత్వ బిల్లులు.

(1) 1989 సం. ఆంధ్రప్రదేశ్ మండల ప్రజా న్యాయ పరిషత్తుల బిల్లు.

Minister for Roads & Buildings (Sri A. Ramanarayana Reddy):— Sir, with your permission, on behalf of the Minister for Law and Commercial Taxes, I beg to move:—

"That leave be granted to introduce the Andhra Pradesh Mandala Praja Nyaya Parishads Bill, 1989."

Mr. Speaker :—Motion moved.

The Question is :

"The leave be granted to introduce the Andhra Pradesh Mandala Praja Nyaya Parishads Bill, 1989."

The Motion was adopted and the Bill was introduced.

(2) 1989 సం. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల ( రెండవ సవరణ ) బిల్లు.

Minister for Roads & Buildings (Sri A. Ramanarayana Reddy):- Sir, with your permission, on behalf of the Minister for Co-operation, I beg to move :

"That leave be granted to introduced the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 1989."

Mr. Speaker :—Motion moved.

The Question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Co-operative societies (Second Amendment ) Bill, 1989."

The Motion was adopted and the Bill was introduced.

(8) 1989 సం. ఆజామాబాద్ పారిశ్రామిక ప్రాంత (గాలు సమాప్తి మరియు క్రమబద్ధీకరణ) బిల్లు (ఎల్. ఎ.) బిల్లు నెం. 28.

Minister for Wakfs Shri Basheeruddin Babu Khan :—Mr. Speaker Sir, with your permission, on behalf of the Hon'ble Chief Minister, I beg to move :- 8.40 గం. ఉదయం

"That the Azamabad Industrial Area (Termination and regulation of leases) Bill, 1989 be taken into consideration."

Mr. Speaker :—Motion moved. Now the Hon'ble Minister Sri Basheeruddin Babu Khan will explain the salient features of the Bill.

Shri Basheeruddin Babu Khan :—Sir, the Bill for termination and regulation of leases of the Industrial Estate at Azamabad has been placed before the House. The objects have been very clearly and specifically stated with the reasons for bringing in sueh a Legislation before the House.

As has been mentioned in the objects and reasons, in the year 1930, the Erstwhile Nizam's Government acquired 130 acrea of land and divided into plots. It has developed it and then it has leased out to various persons. The lease was, in all cases, for a period of 99 years and it was provided for very nominal rents for these demised plots. In the first year, the rent asked for, was a more Rs. 2.25 paise per acre per year upto 1943. Subsequently, it was merely raisen by a few paise per acre per year.

In these circumstances, many lease holders have transferred their leases by various methods some people by taking money as if it was mere personal land and handed these plots to other parties without the consent or permission of the Government and some other lessees have unauthorisedly constructed godowns. Some have constructed multi-storeyed buildings. Some have constructed warehouses and all kinds of constructions have come up. These are all unauthorised and illegal things that are going on in prime industrial urban property of the Government.

In these circumstances, many suits have been filed by the Government against all these illegal activities and prolonged litigation has been going on with the parties and those who have come by dubious methods, such as entering into partnership with the present occupier-a new man comes and says "I will join in the partnership" and then, he goes out of that partnership and a second person who has come in, becomes the soul occupier.

Thus, it may be a legal merhod of doing some of these things, but others are certainly coming under the dubious ways and simply practicall holding all the prime industrial land of the Government. Similarly, some parties have allowed others to construct godowns and leased out even to the Government – by collecting something like Rs. 43 rupees per annum. The party occupied are paying the rent to the orig'nal lessee or to a dubious lessee for something like Rs. 3 to 4 lakhs per annum. The Government has tried its best to regulate the se for the formats over the years – for, the leases have been in different types of formats. The Government have tried its best to see that it is brought under the control by having one similar decision – but the parties are going to Courts. To put down all these dubious methods, illegal occupations and illegal activities, the Government has brought in this Legislation, so that it can now regulate the use of this land.

In early March 1987. the Government wanted to introduce this as an Ordinance and it was sent to the President of India for his ooncureence. The Government of India has said "why should it be brought as an Ordinance-it should be brought in as a Bill" and then they have made certain suggestions to make alterations in the proposed Ordinance, These were-that the land was only to be utilised after it vested with the Government for industrial purpose. That has been taken care of and provided in the Bill. The Government of India also has stated that genuine hardship must be taken care of Those who are genuine users, though illegal and unauthorised, the Government has. made provisions for solving the problems of those users· The genuine users who are yet in possession of the land in an illegal manner or unathorised manner-there, these provisions, under the Government of India's commitment to provide in the Bill-have been taken care of. So, in these circumstances, although the assent of the President of India has not yet been given-now the Government thought of incorpotating the suggestions of Gouernment of India in this Bill and decided that it should be placed before the Hon,ble Members of this August House for passing the Bill, so that regularisation of the vast industrial area will be in accordance with the Government's interest. The Government has every right to realise from its property, the value that is vested in this property. May taxes are raised under various legisiations–similarly the Government has every right to realise its due share from this very valuable urban iudustrial land,

With this, I request the Hon'ble Members to consider these things and pass the Bill.

Mr. Speaker :—You said that Ordinance is required before the Bill is passed. Then, how the President of India came into picture?

Sri Basheeruddin Babu Khan :—For Ordinance we had gone to the President to allow us to pass this an Ordinance. Then they suggested to incorporate certain things in the form of a Bill and present as a bill in the House.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికోసం, ప్రజల సంక్షేమం కోసం వారికి సరయినటువంటి అండదండలు అందించి సహాయం చేసి మన యొక్క ఆర్థిక పుష్టిని పెంచడం కోసం—అంతే తప్ప కేవలం దుర్విధానంతో ప్రభుత్వం ఉద్దేశించిన విధానాలను మరి తప్పుడు పనుల ద్వారా నిర్లక్ష్య భావముతో, ధనాశతో, స్వార్థపరత్వంతో దీనిని కించపరచడం అన్నది ఈనాడు ప్రజాస్వామ్యం హర్షించినటువంటి విధానం కాదని తమకు మనవి చేస్తున్నాను. అందుకే ఎన్నో పరిశ్రమలకు ఎన్నో ప్రోత్సాహకాలు ఇవ్వాలనే భావముతో కొంత భూమిని, విలువయినటువంటి భూమిని ప్రజలకు సంబంధించిన భూమిని—ఇది ఒక్కరిది కాదు, ప్రజలది ప్రజలకు, ఈనాడు ఉండడానికి స్థలం లేదని మనం ఇక్కడ చెప్తున్నాము. అటువంటి పరిస్థితిలో స్థలాన్ని ఏదో అభివృద్ధి జరుగుతుంది, కొంతయినా ఉద్యోగప్రాప్తి లభిస్తుంది, కొంతయినా నిరుద్యోగ సమస్య పోతుందని రాష్ట్ర భవితవ్యం మెరుగుపడుతుందనే భావముతో కొన్ని కొన్ని పరిశ్రమలకు, కొన్ని కొన్ని వ్యవస్థలకు ఎన్నో రకాలుగా ప్రభుత్వం ఇదివరకే భూమి మంజూరు చేయడం జరిగింది. వారేమో వారి పలుకుబడిని, అధికారాన్ని, లేకపోతే శరీర బలాన్ని ఉపయోగించుకొని దాటు మేము చేస్తామని చెప్పి ప్రభుత్వాన్ని మభ్యపెట్టి ఆ భూమిని తీసుకోవడం, దానిని స్వార్థపరత్వముతో వారిష్టం వచ్చినట్లుగా, ఏ స్పెసిఫిక్ పర్పస్‌కి ఆ భూమి ఇవ్వబడిందో అటువంటి బాధ్యతను వారు నిర్వహించకుండా దానిని అన్యాక్రాంతము చేసి కేవలం వ్యాపారాత్మకంగా ఆ భూమిని ఈనాడు అమ్ముతున్నారు అన్నది ఈనాడు మనకళ్లముందుజరుగుతున్న సత్యం కాబట్టి ఈ బాధనుంచి నివారించాలి. సక్రమంగా, సరిగ్గా పని జరిగేలాగా చూడాలి. ప్రభుత్వం ఏ భూమిని ఎవరికోసం — పారిశ్రామికాభివృద్ధికి కానీ మరొక పనికి కానీ ఇచ్చిందో, ఆ యొక్క ప్రత్యేకమైన అవగాహన సరిగ్గా అమలు కాలేదు కనుక, ప్రభుత్వానికి సంబంధించి విలువైన భూములు వారి స్వార్థానికి, అన్యాక్రాంతం చేసి, డబ్బు కోసం ప్రభుత్వాన్ని మోసం చేయడం మంచిది కాదు. ప్రభుత్వం వారికి స్పెసిఫిక్ పర్పస్ కోసం ఇచ్చింది. కానీ దురదృష్ట విధానం జరుగుతోంది. దానిని నివారించాలి. ప్రజా

8-50 గం.
ఉదయం.

ప్రతినిధులుగా ప్రజల హక్కులను సంరక్షించాలి. ఈ విధమైన పొరపాటు విధానాలను, తప్పుడు విధానాలను ప్రోత్సహించరాదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆదర్శవంతంగా చేసిందని తమద్వారా మనవిచేస్తున్నాను. కన్‌సెంట్‌కి పంపుతున్నారు. సరే పంపుదాము, మన అభిప్రాయం మాకేమిటి? మా అభిప్రాయం నిర్దిష్టంగా ఉంది. అన్యాక్రాంతంగా ఉపయోగించడానికి ప్రభుత్వం అంగీకరించదు, హర్షించదు. కాబట్టి దయచేసి అంగీకారాన్ని తెలుపవలసిందిగా వినతి అందించాలనేది మన ధర్మము, దయచేసి ప్రజోపయోగం కోసం, అన్యాక్రాంతం చేస్తున్న విధానాన్ని అరికట్టడానికి ప్రజలు చేస్తున్న విధానాన్ని హర్షించి మద్దతు ఇవ్వాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :—అధ్యక్షా, దీని ఆబ్జెక్ట్సును గౌరవ సంబంధిత శాఖా మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను ముందే మనవి చేశాను. ఆబ్జెక్ట్సు ప్రశంసనీయంగా ఉన్నాయి. అభ్యంతరం లేదని నేను ముందే మనవి చేశాను. కొన్ని ప్రొవిజన్సు విషయంలోనూ, ఇంప్లిమెంటేషన్ విషయంలోనూ కొన్ని సూచనలు ఇస్తాను. 23 క్లాజులతో ఈ బిల్లును ప్రవేశ పెట్టారు. ఇందులో ప్రధానంగా 4 ఆబ్జెక్ట్సు కనిపిస్తున్నాయి. One is to curb the misuse of the plots and prevent the plots from being used for non-industrial purposes. Second is to regulate the leases afresh. Third is to ensure optimum utilisation of the plots. Fsurth is to mitigate the in convenience or hardship caused to lessees and also to pay them some solatium. Regarding some of the provisions, if we go clause by clause under sub-clause(h) of clause (2) you have given the definition of 'person in occupation'. You have also given definitions of 'Competent Authority' and 'Demised Plot'. కొన్ని ప్రొవిజన్స్ మీద, ఈ ఆబ్జెక్ట్స్‌ని దృష్టిలో పెట్టుకొంటే, ఒక్కసారి, క్లాజ్‌వైజ్‌గా పరిశీలిస్తే, క్లాజ్ (2)బి లో డెఫినిషన్‌లో "పర్సన్ ఇన్ అక్యుపేషన్" అని పెట్టారు. 'కాంపిటెంట్ అథారిటీ' డెఫినిషన్ ఇచ్చారు. 'డిమైజ్డ్ ప్లాట్'కి డెఫినిషన్ ఇచ్చారు. "పర్సన్ ఇన్ అక్యుపేషన్" చూస్తే, It includes lessee, sub-lessee or any person who is in occupation of the demised plot under an arrangement with the erstwhile Nizam Government or the erstwhile Government of Hyderabad or the Government of Andhra Pradesh or any other person who has been inducted into the demised plot. Sir, then if you go to the definition of the demised plot 'Demised Plot' means any plot of land or part thereof in the Azamabad Industrial Area, which has been leased out to any person for industrial use either by the erstwhile Nizam Government or by the Government of Hyderabad or by the Government of Andhra Pradesh or in respect of which there is other arrangement with any person. Then according to the definition of

the person, 'Person' includes a firm or a branch or a body corporate or a branch thereof or any association or a joint Hindu Family or a Company. Here, my respectful submission is that individual has not been included. The information what I had and what I found is, there have been many individual lessees. Why the 'individual' has been exempted from this ? డిమైస్డ్ ప్లాట్స్ విషయంలో 'డిమైస్డ్ వర్డ్' యొక్క లిటరల్ మీనింగ్ తీసుకొంటే, Strictly the meaning of the demised plot applies for the transfer of property Act. ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్లాట్స్ విషయంలో అర్థం వేరే వచ్చింది. To make it live now you have to make it much more stringent. అని మనవి చేస్తున్నాను. Regarding 'Competent Authority', ఇచ్చిన అధికారములను చూస్తే Under Clause 4 (2) ..

Mr. Speaker:—Mr. Reddy, I think that 'Person' includes an individual or a firm.

Sri D. K. Samarasimha Reddy :—That is what I wanted. I said that 'individual' should be added and that is my respectful submission.

Mr. Speaker:—Constructive suggestions are always accepted.

Sri N. T. Rama Rao:—దీని విషయంలో అభ్యంతరం లేదు. I personally thank the Hon'ble Member for his suggestion. It includes the individual. On receipt of application under sub-section (1) the Competent Authority..

Mr. Speaker:—You bring official amendment,

Sri D. K. Samarasimha Reddy:—Competent Authority may, where he is satisfied.

Mr. Speaker:—Which clause you are referring to ?

Sri D. K. Samarasimha Reddy:-Sub-clause (2) under clause (4). Please refer to Sub-clause (1) of Clause (4) also, providing application for fresh lease. I feel that hear there is some scope for mischief. Sub-clause (2) of Clause (4) reads like this: 'On receipt of an application under sub-section (1) the Competent Authority may, where he is satisfied that the applicant is not guilty of violation of any conditions of the lease, grant fresh lease in accordance with such terms and conditions as may be prescribed or refuse to grant a fresh lease for reasons to be recorded in writing.' Here you have used the word 'satisfied'. I would like to know whether it is an objective satisfaction or a subjective satisfaction. There is a subtile distinction beween

these two. I need not further elaborate on this subject and everybody is aware of it.

Mr. Speaker :—It is very clear.

Sri D. K. Samarasimha Reddy :—That requires to be a little. carefully dealt with. I would request the Hon'ble Minister to consult his Law Secretary or the concerned Secretary and make a suitable amendment.

Sri N. T. Rama Rao :—Sir, regarding this, Government will give guidelines.

Sri D. K. Samarasimha Reddy :—I cannot follow it Sir.

Mr. Speaker :—Your suggestion is being taken into consideration.

Sri D. K. Samarasimha Reddy :—Thank you Sir. Sir, please refer to 'Manner of eviction' under Clause (6). వర్కర్స్ యూనియన్ ఇచ్చిన రిప్రజెంటేషన్ సి. ఎం. గారికి ఇచ్చారు. శాసన సభలో చాలామందికి సబ్మిట్ చేశారు. అక్కడ జరుగుతున్న అక్రమాలు, దురాక్రమణ విషయంలో కొందరు అధికార పార్టీవారు కాకపోయినా, అధికారపార్టీతో సంబంధాలు పెట్టుకొన్న కొందరు మిత్రపక్షం వారు కబ్జా చేసుకొన్నారు. ప్రయివేటు అపార్ట్‌మెంట్స్ కడుతున్నారనే విషయానికి తరువాత వస్తాను. క్లాజు 6 లో ప్రొవిజన్ చూడండి. సబ్ క్లాజు 3 క్రింద పేజి, 8 లో ఉన్నది పరిశీలించండి. please refer to sub-clause (3) of Clause (6) in page (8) of the Bill. It reads like this: 'provided that (a) no entry shall be made into or possession taken of a structure before sunrise or after snnset. హిరణ్యాక్ష వరం లాగా వుంది. Sir, where is the necessity to use the word's before sunrise and after sunset? ఇది అవసరమా ? It is redun dant and should be deleted. అర్ధ రాత్రి వెళ్లి ...... సన్ రైజ్ కి ముందు, సన్ సెట్ తరువాత అంటే, మధ్య కాలంలో ఎట్లా ? ఇది అనవసరం.

Sri N. T. Rama Rao :—It is standard procedure. అర్ధ రాత్రి వెళ్లి ఆక్రమించడం అనేదేం వుంటుంది ? స్టాండర్డ్ ప్రొసీజర్ ప్రకారం before sunrise and after sunset. అనడం జరిగింది.

Sri D. K. Samarasimha Reddy :—you are dealing with an encroacher here.

మిస్టర్ స్పీకర్ :— ఈ ప్రొసీజర్ నాకు తెలుసు. వాస్తవమే. This is redundant. ప్రెస్ పాసర్ కి ఒక అవకాశం ఉంటుంది దీని వల్ల. లేకపోతేనే బాగుంటుంది.

Sri N. T. Rama Rao :—We will remove that clause. What is here?

Mr. Speaker :— Is it understood.

Sri D. K. Samarasimha Reddy:—Sir, then the last proviso to that Clause (6) reads like this : 'Provided that where the Competent Authority is unable to decide as to the person or persons to whom the balance of the amount is payable or as to the apportionment of the same, He may refer such dispute to the civil court of competent jurisdiction and the decision of the court shall be final. 'Sir' why do you bring in 'Civil Cout' here?

Let it go by a chit. Why should you refer to go to civil Court and give scope for somebody to make to Civil Courts intervention and get the litigation prolonged.? 9–00 ఉదయం

Mr. Speaker :—You are not taking vakalath on behalf of the trespasser as to you do this and you do that. Why do you add more difficulties to that? You are facing thousends of cases pending in the Courts.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—పేజ్ 11 లో కూడా కంపెనీ డెఫినిషన్ ఉంది. అర్థమైందా, చూశారా మీరు? ఎక్స్ప్లనేషన్‌లో క్లాజ్ 12 క్రింద "Company" means any body corporate and includes a firm, a society or other association of individuals. అని చెప్పిన చోట నేను ఇంతకుమునుపు తమరిని ఇండివిడ్యుయల్స్ అని కూడా చెప్పాను. That also requires to be added hear, ae defined in the companies Act.

Mr. Speaker :—It is a Central Act and you cannot make another definition here in this Act.

Sri D. K. Samarasimha Reddy :—I will never say.

Mr. Speaker :—I am strangthening your argument.

శ్రీ ఎన్. టి. రామారావు:–దీనిలో ప్రయివేటు బిల్డర్స్, వ్యాపారస్థులూ దగాకోరులందరూ ఆక్యుపై చేసుకొని బిల్డింగ్స్ కడుతున్నారు. We aae going on an appeal. We never allow such things.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి:—వారి ఉద్దేశ్యమూ, మా ఉద్దేశ్యమూ రెండు ఒకటే. There is no conflict in this.

Mr. Speaker :—Already the definition is provided in the companies' Act. It is Central Act.

కాబట్టి ఇక్కడ మనం ఏమీ అనాలంటే .... "Company" as defined in the Companies Act. మనం వేరే డెఫినిషన్ ఇవ్వకుండా...... We can say "Company" as defined in the Companies Act.

Sri N. T. Rama Rao:—We will put the same thing.

Sri Baseeruddin Babu Khan :—Some times even a firms is called a Company Sir,

Mr. Speaker:—What the Law says? We have to connote the legal sence.

Sri Baseeruddin BabuKhan :—A firm may be called a Company. It may not be a Company incorporate.

Mr. Speaker;—Merely saying that 'I am a company' will not convey any sense unless it is covered by Law. Company means a Company as defined or enunciated in the Conmpanies Act.

Minister for Law (Sri C. Ananda Rao):–Sir, regardieg company if it is not given specific definition in any Act it is a Company as defined in the companies Act. But we ate not precluded from giving a particular definition in a particular Act. There may be a different purpose. In many cases the definition of a particular word given in one Act and another Act can differ. keeping this in view, in this particular bill, the same word is used. There is nothing wrong.

Mr. Speaker:—You are not hear to change the definition already given in the Central Act. Either you say that this has nothing to do with the Company Act. How do you differ from that? Do you want to create some confusion in that? Why do you want to have all the confusion hear? You must avoid. I think the laws are also justly framed with reference to other aspects also.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) ;—ఆనందరావుగారు అంత బాధ పడక్కరలేదు. సమరసింహారెడ్డిగారు ఏదయితే చెప్పారో ఆ కంపెనీ డెఫినిషన్ ఎందుకు రిపీట్ చేస్తారు ? మనకు పీపుల్స్ రిప్రజెంటేషన్ యాక్టు ఉంది. ఎనీ ఎలక్షన్ లా చేసేటప్పుడు క్లాజ్ పెడతాము. యాజ్ డిఫైండ్ పీపుల్స్ రిప్రజెంటేషన్ యాక్టు అని పెడతాము, అలాగే కంపెనీ మీన్స్ యాజ్ డిఫైండ్ ఇన్ కంపెనీ లా అని వదిలేయం. ఎప్పటికప్పుడు లాలో ఎమెండుమెంట్సు వస్తాయి. డెఫినిషన్ వస్తుంది. దానిని ఆటోమాటిక్‌గా ఫాలో అవుతాము. మళ్ళీ ఇక్కడ పెడితే మళ్ళీ మీరు ఎమెండుమెంటు తీసుకురావలసి ఉంటుంది.

1989 సం. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక
ప్రాంత (కౌలు సమాప్తి మరియు
క్రమబద్ధీకరణ) బిల్లు.

శ్రీ సి. ఆనందరావు:—కంపెనీ అనే డెఫినిషన్ ఇచ్చినప్పుడు యాజ్ డిఫైండ్ ఇన్ కంపెనీస్ యాక్టు అని పెట్టవచ్చు. లేదా మేము ఇందులో పెట్టే కంపెనీకి సంబంధించి డెఫినిషన్ ఇవ్వవచ్చు. దానిలో ఉన్న డెఫినిషన్ ప్రతి దానికీ వాడనక్కరలేదు.

మిస్టర్ స్పీకర్ :—మీ కంపెనీ ఏమిటి ?

Sri P. Ramachandra Reddy :—Let him clarify it sir. Is he going to delate any words form the Companies Law as defined there?

Mr. Speaker :—I will clarify it Sir. Please.

శ్రీ సి. ఆనందరావు:— ప్రతి యాక్టులో ఓవర్ రైడింగ్ క్లాజ్ ఉంటుంది. కొత్త కాదు. మీరు ఇవన్నీ యాక్టు తీసుకోండి. ఇనామ్ అబాలిష్ యాక్టు, రెంట్ కంట్రోల్ యాక్టు తీసుకోండి. ప్రతి దానికీ జనరల్ లా ఉంది. Transfer of property is a general law. Under the Laws there is a chapter. Suppose we pass an Act for the Rent Con rol. In that we give different conditions of a lease. Under the Rent Control Act and Transfer of Property Act, 15 days termination notice has to be given whenever we want to increase the rent, for not paying the rent or not increasing the rent. So, contrary to that we pass this Rent Control Act. There we define lease and its conditions. Then, we can say that notwithstanding any-thing contained in the Transfer of Property Act these are the conditions. For any special Act that over-riding clause will be there.

Mr. Speaker:—What is the intention of the idea or the purpose which you are going to achieve by giving this definition ?

Sri C. Ananda Rao:—Notwithstanding anything....

Mr. Speaker:—Again you are going back. You are giving the validation clause. As I understand, it may not be necessary.

Sri C. Ananda Rao:—I was told that with regard to this clause there is no objection. Saying that there cannot be any over-riding clause is not correct. What I am submitting is....

Mr. Speaker:—Mr. Ananda Rao, the purpose of the entire discussion is that when we make laws we must be very careful because we may come acrose so many difficulties subsequently. Let us be more pragmatic. Let us be enlightened more thoroughly. It should not be incorporated simply in this Bill. The executive should not be blamed. We are not going to add superficial or unnecessary words here. Once you say Company as defined in the Companies Act it is sufficient.

For what you put something to it you cannot have any conflict with the Companies Act. Already, in the Companies Act there is a definition. It is a Central Act which applies to the entire nation. Now, you can say 'as defined in the Companies Act and also includes so and so'.

Sri C. Ananda Rao:—Our definition is entirely defferent.

Sri P. Ramachandra Reddy:—Sir, is he going to delete any word in the definition of the Company from the Companies Act? Let him say first whether the Government is going to incorporate the definition from the Company Law into or are they going to delete any word or words in that. If they are going to modify the Company Law definition, then there is a need of their own definition. On the other hand, if they are not modifying any definition of the Company Law, then there is no need of it.

Mr. Speaker:—You can say like this: 'Company' means 'as defined in the Company Law' or 'any body-corporate including a firm, a society or other association.'

Sri N. T. Rama Rao:—We agree to that. You please repeat, Sir.

9—10
ఉదయము

Mr. Speaker:—'Company' means 'as defined in the Company Law or..'

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—కంపెనీ లా డెఫినిషియన్ అడాప్టు చేస్తే, ఎప్పుడు కంపెనీ లా అమెండ్‌మెంట్ అయితే అప్పుడు అది ఆటోమాటిక్‌గా అవుతుంది.

శ్రీ ఎన్. టి. రామారావు :— మనం కూలంకషంగా ఆలోచన చేస్తున్నాము. What is there; accepted wlth thanks.

Sri C. Ananda Rao :—We can say, 'Company' as defined in the Companies Act.

Sri D. K. Samarasimha Reddy :—I am thankful to you and even to the treasury benches for accepting. The main objection we have to take is about clause 19 where I have my own reservations. నేను మొట్టమొదటనే కాంపిటెంట్ అథారిటీ విషయంలో చదువుతూ ఇక్కడ క్లాజ్ 19లో Sir, relief in cases of hardship it has been couched in such a terminology but if you go through the clause where 'the government are satisfied on an application made by a person ... 'is satified' should be there. In clause 19 where it is positive, where

the Government is satisfied on an application made by a person whose lease is terminated under this Act that in the circumstances of the case the termination of a lease has resulted in undue hardship, they may, without prejudice to the public interest, allow such person to continue for the demise part or any part thereof as a licensee for such period on payment of such rent and subject to such conditions as they may satisfy." This gives such sweeping powers to the Government to render the entire act negatory.

Mr. Speaker :—How do you say, I am not satisfied ?

Sri D. K. Samarasimha Reddy :—In the beginning I appreciated the objectives of the Bill. While appreciating I appeal to the Hon'ble Chief Minister.

Mr. Speaker :—Why do you undermine the Government ?

(శ్రీ) నాయనినరసింహా రెడ్డి (ముషీరాబాద్) :—ఇది వుంచడంలో తప్పు ఏమీ లేదు.

Mr. Speaker :—It has the importance. Otherwise officials will not spare anybody.

Sri D. K Samarasimha Redey :—With due respects I submit : ఇప్పుడు ఈ క్లాజ్ 19 క్రింద నేను మనవిచేశాను. ఏ ఉద్దేశంతో ఈ చట్టాన్ని చేస్తూ ఉన్నామో ఆ ఉద్దేశ్యాన్ని క్రింది నుంచి తప్పించుకుపోవడానికి అవకాశం ఇచ్చే పద్ధతిలో రూపొందించబడింది ఈ క్లాజ్.

Mr. Speaker :—It is all right. It is perfectly in order.

Sri C. Ananda Rao :—When this Act is prepared, it was discussed by us. Government of India said, there my be cases of hardship and we must have some power to consider such cases.

Mr. Speaker :—Such a clause is 'must.

Sri D. K. Samarasimha Reddy:—Let the Government have suo moto revision or delegated revision power in the event of any illegality committed. గవర్నమెంట్ సూపర్ విజన్ పూర్తిగా తీసి వేయమని అనను. Put a rider to the revisional powers. Let them exercise their powers.

Mr. Speaker :–Ultimately that is an additiooal clause which must bc incorporated. But, it is a 'must.

Sri D. K. Samarasimha Reddy:–What the Government of India said, we do not know,

1939 సం. హైదరాబాదు పారిశ్రామిక ప్రాంత
(కౌలు సమాప్తి మరియు క్రమబద్ధీకరణ) బిల్లు.
(ఆమోదించబడినది).

Sri N. T. Rama Rao :— Will read the Government of India's suggestion.

Sri D. K. Samarasimha Reddy:--Is it binding on us?

శ్రీ సి. ఆనందరావు:—కాంపిటెంట్ అథారిటీ అని ఎవరిని పెట్టినా చట్టంలో ఏ పద్ధతిలో రిజర్వ్ సర్టిఫికేట్ అయినా చట్ట పరిధిలో వాళ్లకు ఇచ్చే అధికారం వున్నది. ఆ చట్ట పరిధిలో మనం 1, 2, 3, 4 అని పెట్టుకొన్న కండిషన్స్ పరిధిలోనే స్పెసిఫై చేసినట్లు అప్పిలేట్ అథారిటీ కూడా ఆ కండిషన్స్‌కు మించి పోలేదు. అంతా మనం పెట్టుకొన్న కండిషన్స్ కాక హార్డ్‌షిప్ కేసులు మనం ఊహించని వి వుండవచ్చు గనుక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏమి సజెస్ట్ చేసిందంటే మొదట ఈ క్లాజ్ లేకుండా వుండెను.

The question of genuine hardship also remains unsettled. The contention of the Government of A.P. s that the two amendments proposed by them are not tenable.i There may be cases of genuine hardship which may have to be considered on a separate footing. మనం ఎన్ని వూహించి పెట్టుకున్నా, లేని దానికి, పవర్ పెట్టుకున్నాము. వారు చెప్పినట్లు జెన్యూయిన్ హార్డ్‌షిప్ కేస్. 9-20 ఉ.

Mr. Speaker:—In case husband dies, the widow may pursue the vocation.

శ్రీ సి. ఆనందరావు:—కొంచెం ఆలోచనచేసి పెట్టిన దాని విషయంలో మీకు ఎందుకు తొందరపడి కాదని అంటారు?

Sri M. Omkar ( Narasampet) :—As a lay man I would like to know clause 9 and clause 19. Both are separate. The very purpose of the Bill is to curb..ఏదయితే అన్యాయం జరిగిందో, ఆ అన్యాయాన్ని అరికట్టి మనం స్వాధీనం చేసుకుంటున్నాము. సక్రమంగా నడపడం కోసం. ఆ సందర్భంలో ఎవరయితే అతిక్రమణలు, అన్యాయాలు, అక్రమాలు చేశారో, వారి కోసం మనం తీసుకున్న చర్యల మీదనే అపీలు క్లాజ్-9 క్రిందకు వస్తుంది. అప్పీలులో లేనటువంటి యొక్క అనేది యింకో సందర్భంలో వ్యక్తం అయ్యే అవకాశం ఏమి వుంది? మనం ఎవిషన్ నోటీస్ యిచ్చినా, డిమాలిషన్ చేసినా, ఏది చేసినా ఒక ఆర్డర్ ప్రకారం చేస్తాము. దాని మీదనే కదా అపీల్ అండర్ క్లాజ్-9. అది వచ్చిన తరువాత క్లాజ్-9 లో కవర్ కాని హార్డ్‌షిప్స్ క్లాజ్-19 క్రింద ఎక్కడ నుండి వస్తాయి?

Mr. Speaker:--Suppose husband dies. Widow will not be able to do for some time These are certain unforseen things, which the Government should take into consideration and then comes into the picture

1989 సం. ఆజామాబాదు పారిశ్రామిక ప్రాంత (కౌలు సమాప్తి మరియు క్రమబద్ధీకరణ) బిల్లు (ఆమోదించబడినది).

క్లాజు–9 లోపల యాక్టులో ఏవయితే కండిషన్స్ వున్నాయో అంతవరకే తప్ప ఫర్దర్‌గా గవర్నమెంట్‌కు అధికారం లేదు.

Sri D. K. Samarasimha Reddy :—I would even invite your kind attention to Clause 10 also. "The Government may in their discretion at any time, either suo motu or on application, call for and examine the record of any order passed or proceedings recorded by the Competent Authority under the provisions of this Act for the purpose of satisfying themselves as to the legality or propriety of such order, or as to the regularity of such proceedings and pass such order in reference thereto as they think fit."

Mr. Speaker:-Revision powers have always legalitys. Even under the revisionary powers Government cannot go beyond what the Act contemplates. Over and above there are certain defined Acts. Then, clause 19 comes into play. The Government of India has wisely stated about the genuine hardships.

శ్రీ యన్. టి. రామారావు :—అధ్యక్షా, కాంపిటెంట్ అథారిటీ అని అధికారికి పవర్ యిచ్చాము. ఆయనా, ఆయనా యింకాచీ పడి మధ్యలో ఏదో చేశారని గవర్నమెంట్ అనుకోకూడదా ? న్యాయం చేయకూడదా ? To have a check over the Competent Authority. If the Government came to know about any irregularity proceedings, we reserve the right and suo motu we take it up.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, అ పవర్స్ ఆల్‌రెడీ గవర్నమెంట్‌కు వున్నాయా ? మీరు సరిగా అర్థం చేసుకోవడం లేదు. గ్రౌండ్స్ ఆఫ్ అప్పీల్‌లో హార్డ్‌షిప్ కూడా ఒక గ్రౌండ్ కాదా అధ్యక్షా ? గ్రౌండ్స్ ఆఫ్ అప్పీల్ కాని, గ్రౌండ్స్ ఆఫ్ రివిజన్‌లో హార్డ్‌షిప్ కూడా ఒక కారణం అయినప్పుడు లిటిగేషన్ ఎందుకు ?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—అధ్యక్షా, నా మనవి ఏమిటంటే— Clauses 9 and 10 are enough to take care of all genuine hardships. My submission is Clause 18 is not intended to take genuine hardships into consideration but hardships on the basis of political considerations will be taken into consideration--I am constrained to say it. Clause 19 requires to be deleted from this Statute Book. That is my submission. To say how clause 19 will be exercised, I am submitting to you, Azamabad industrial area industrial workers .....

శ్రామికులు ఎంతమంది వున్నారో, ఆ శ్రామికులకు సంబంధించిన మెమోరాండం తమకు పంపిస్తున్నాను. దానిలో చాలా యిన్‌స్టాన్‌సెస్ కోట్

చేయడం జరిగింది. అక్కడ ఒక ప్లాట్. అది ఒక ప్లాట్‌గా కనపడినా ఎక్స్‌టెన్షన్ ఎక్కువగా వుంది. అక్కడ ఎసెటిక్ ప్లాంట్ రాజకీయంగా పలుకుబడి కలిగిన ఒక వర్గం పెట్టుకొని 'అనూరాధా టవర్స్' పేరుతో మల్టి పర్పస్ కాంప్లెక్స్ కడుతున్నారు. రేపు కట్టిన తరువాత, హార్డ్‌షిప్ అయింది కనుక.

(అంతరాయం)

ఇదే పద్ధతిలో మాకున్న సమాచారం ప్రకారం సబ్జెక్టివ్ టు కరెక్షన్, అక్కడ వున్న ఒక ఫిల్మ్ స్టూడియో కూడా ఎన్‌క్రోచ్ చేస్తూ ఆ స్థలంలో కట్టబడింది అనే సమాచారం నా దగ్గర వుంది. వాటన్నింటినీ రెగ్యులరైజ్ చేయడానికే క్లాజ్-19 పెట్టుకున్నారా క్లాజ్-19 ని డిలీట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, అజామాబాద్ ఇండస్ట్రియల్ బిల్లు ఏదయితే వుందో, ఆ బిల్లు వుద్దేశం మంచిదే కాని దీని విషయంలో చాలా సందేహాలు కలుగుతున్నాయి. ఎందుకంటే ఎప్పుడో 50 సంవత్సరాల క్రితం యిచ్చిన లీజు యిది. నైజాం కాలంలో ఆ ప్రాంతంలో బ్రతిమిలాడి వుండమన్నా వుండని పరిస్థితిలో పారిశ్రామిక ప్రాంతంగా లీజుకు యివ్వబడింది. ఈనాడు హైదరాబాదు పట్టణానికి నడిబొడ్డులో వున్నటువంటి స్థలంగా యిది మారింది దానివల్లనే ఈ సమస్యలన్నీ ఉత్పన్నం అయినాయి. దీన్ని రెండు విధాలుగా ఉపయోగించుకోవడానికి అవకాశం వుంది. సమరసింహారెడ్డి గారు చెప్పినట్లుగా మంచికి, చెడుకు కూడా ఉపయోగించవచ్చు, సాధించడానికి ఉపయోగించవచ్చు. లేదా సాధింపులు లేకుండా కూడా చేయవచ్చు. ఇందులో రెండు, మూడు రకాలు వున్నాయి. ఒక రకం, ఇండస్ట్రియల్ పర్పస్ కొరకు పెట్టుకొన్నది. ఆ విధంగా కాకుండా ఇళ్లు కట్టుకున్నారు. ఆ ఇళ్ళు కూలగొట్టగలమా? కూలగొట్టడానికిపోతే మరలా లిటిగేషన్ పెరుగుతుందే తప్ప వచ్చే ప్రయోజనం ఏమిటో అర్థం కావడం లేదు. ఖాళీ స్థలాలను ప్రభుత్వం తీసుకుంటే ఒప్పుకుంటాను. అదే సందర్భంలో అమ్ముకొని పోయిన వాడు ఎప్పుడో 30 సంవత్సరాల క్రితం అమ్ముకొని పోతే, అప్పుడు ఇళ్ళు కట్టుకున్నారు. కొనుక్కున్న వాడు ఇల్లు కట్టుకుంటే, ఎలా కూలగొడ 9.30 ఉ"
తారో అర్థం కావడం లేదు. అది ఎట్లాగ స్వాధీనపరచుకుంటారు ? ఏమి చేస్తారు ? అది వేరే పర్పస్‌కు అయింది. 50 సంవత్సరాలు అయిన తరువాత తిరగతోడుకోడం వల్ల ఏమి ప్రయోజనం కలుగుతుంది. మీరు ఒక కాంపిటెంటు అథారిటీని నియమిస్తారు. ఆయన వేధించి కావలసినంత డబ్బు వేయడానికి ఇది ఉపయోగిస్తుందని నేను అభిప్రాయ పడుతున్నాను. ఆయన దయా దాక్షిణ్యాలమీద ఆధారపడేటటువంటి పరిస్థితి వస్తుంది ప్రభుత్వం అటువంటి వారిని సోమోటోగా మార్చవచ్చునని,

సెక్షను 9, 10 ఉన్నాయని చెబుతున్నారు. ఈ విషయాలు ప్రభుత్వం దగ్గరకు వచ్చేటప్పటికి అన్నీ జరిగిపోతాయి. అటువంటి అవకాశం లేకపోలేదు. 10, 20 సంవత్సరాల క్రితం పక్కా కనస్ట్రక్షను చేసుకున్నవారు ఉంటారు. లీజు తీసుకొని అమ్మినవాడు చనిపోయి ఉంటాడు, కొన్నవాడు ఇల్లు కట్టుకుంటాడు, అటువంటప్పుడు వాటిని ఏపద్ధతులలో తొలగిస్తారు ? తొలగిస్తే లిటిగేషనుకు అవకాశం కలుగుతుంది. దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే లాభం కనిపించడం లేదు. అక్కడ ఇప్పుడు కొన్ని ఖాళీ స్థలాలు ఉన్నాయి. వాటిని ఎవరైతే కొత్తగా ఆక్రమించుకోనడానికి ప్రయత్నం చేస్తున్నారో వారిని ఆక్రమించకుండా చేస్తే మంచిది. ఈ చట్టంవల్ల మనకు అనుకూలమైనవారిని వదలిపెట్టి, వ్యతిరేకమైన వారి వెనకాల పడే పరిస్థితి రాకూడదు. కనుక దయచేసి అది ఇచ్చిన కాలం వాటి పరిస్థితులను మనం దృష్టిలో ఉంచుకొని చూడవలసిన అవసరం ఉంది, ఈ వేళటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పరిశీలించడమనేది సబబుగా ఉండదని మనవిచేస్తున్నాను. శ్రీ డి. కె. సమరసింహారెడ్డిగారు సెక్షన్సు కోట్ చేస్తూ కొన్ని విషయాలు చెప్పారు. వాటిని సవరించడానికి ప్రభుత్వానికి ఏమి ఇబ్బంది ఉండదు. వీటిని జాగ్రత్తగా చూడవలసి ఉంటుంది. సరైన అధికారిని కాంపిటెంటు అథారిటీగా నియమించి ఆయనమీద వెయ్యికళ్ళు పెట్టి చూడవలసిన అవసరం ఉంది. కొంతమందిని మీరు వేధిస్తున్నారని బదనాం చేయడానికి అవకాశం ఉంది. ఆ విషయం కూడా దృష్టిలో ఉంచుకోవాలని మనవిచేస్తున్నాను. లీజు ఎట్లాగ ఇవ్వవచ్చు అనేది మీరు తీసుకొంటున్నారు. ఎప్పుడో నిర్మించిన వాటికి అది సంభవమా ? ఆనాడు 99 సంవత్సరాల కౌలుకు ఇచ్చారు. అదే పర్పస్‌కు ఆయన అది ఉపయోగించాలి. అది ఆ కంపెనీ క్రింద చుట్టూ కాంపౌండువాల్ కట్టి పరిశ్రమ కట్టించారు. మధ్యలో ఆ ఇల్లు కట్టారు.

శ్రీ ఎన్. టి. రామారావు:— గౌరవసభ్యులు చెప్పినట్లుగా 2,88,820 స్క్వేర్ మీటర్ల ఖాళీ స్థలం ఉంది. దానిని వెంటనే కట్టుదిట్టం చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:— అటువంటి పని చేస్తే సంతోషిస్తాము. అది చాలా ఉపయోగకరమైనది. ప్రభుత్వ భవనాలు కట్టుకోనడానికి వీలౌతుంది. ఎక్కడో మారుమూల ప్రభుత్వ భవనాలు కట్టే పరిస్థితి తప్పుతుంది. ప్రభుత్వం అది స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే మంచిదే. ఆదేవిధంగా నిన్న, మొన్న ఆక్రమించి కొత్తగా నిర్మాణాలు చేస్తున్నవారిని తొలగించడానికి ప్రయత్నం చేయండి తప్ప పూర్వంనుంచి ఉన్నటువంటి వారిని తొలగించి లిటిగేషను సృష్టించే పద్ధతి చేయవద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు(సిరిసిల్ల) :— అధ్యక్షా, ఈ బిల్లు ఉద్దేశించిన లక్ష్యం ఉదాత్తమైనది. దానిని సాధించడం అసంభవమైనది. ఆచరణలో ఎంతవరకు సాధిస్తామనేదానిలో నాకు చాలా సందేహాలు ఉన్నాయి. అది అనేక ఇతర

చట్టాలలో చూస్తున్నాము. అర్బన్ లాండు సీలింగు, అగ్రికల్చరల్ లాండు యాక్టులలో చూస్తున్నాము. దీనితో వాటిని పోల్చడానికి వీలులేకపోయినా లిటిగేషన్నుకు ఎంత అస్కారం ఇస్తుందో తెలుస్తుంది. ఈ వ్యవస్థలో, ఈ లంచగొండి విధానంలో, ఈ అధికార బృందంతో సదుద్దేశం సాధించగలుగుతా మంటే నాకు చాలా సందేహాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు 2,33,820 స్క్వేర్ మీటర్ల భూమి దొరికితే గగనం. దానివల్ల మనం సంతృప్తి పడవచ్చు. మిగిలినదానికోసం ప్రయత్నం చేయవద్దని అనడం లేదు. దానికి చట్టం అవసరం. చట్టంయొక్క లక్ష్యాన్ని, ఉద్దేశ్యాన్ని నేను ఆమోదిస్తున్నాను. అది సాధ్యం చేయడానికి అనేక ఇబ్బందులు కలుగుతాయి. ప్రతిదానికీ సమాధానం చెప్పవచ్చు, ప్రతిదానికి వారు కారణాలు చెప్పుకోవచ్చు. సెక్షను 19 చూడండి. Where the Government are satisfied on an application made by a person whose lease is terminated under this Act that in the circumstances of the case the termination of lease has resulted in undue hardship, they may, without prejudice to the public interest, allow such person to continue in the demised plot or any part thereof as a licencee for such period, on payment of such rent and subject to such conditions as they may specify." ఇది గవర్నమెంటు చేయాలి. దీనివల్ల మళ్లీ ఒక వరదలాగ వీరంతా వస్తారు. మొదట చట్టం నుంచి తప్పించుకొనడానికి విశ్వప్రయత్నాలు చేస్తారు. దాని నుంచి బైట పడలేకపోతే, వారు పట్టుబడితే, ఆ తరువాత కూడా గవర్నమెంటును పట్టుకుంటే పని అవడానికి అవకాశం కలుగుతుంది. వారు ఏదో హార్డ్‌షిప్ చూపిస్తారు. ఆచరణలో ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలుచేస్తే, ఈ సెక్షన్ను, క్లాజెస్ సదుద్దేశంతో ఉపయోగించే ప్రయత్నం చేస్తే ప్రయోజనం ఉంది, అందులో సందేహం లేదు. కాని ఆచరణలో వీటన్నింటికీ తల ఒగ్గుతారు. స్వార్థాలకు, పైరవీలకు, లంచగొండితనాలకు తప్పకుండా బలి అయిపోయి ఈ చట్టాన్ని బలిచేస్తారు. కనుక దీనిని ప్రశ్నించకుండా ఉండుటకు 9వ షెడ్యూలులో అయినా పెట్టే పద్ధతిలో ప్రభుత్వం ప్రయత్నం చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట):— అధ్యక్షా, ఈ చట్టంవల్ల ఒకవైపు అధికారులకు ముడుపులు, మరొకవైపు హైకోర్టు వకీళ్లకు ఫీజులు చెల్లించడం తప్ప ఏమీ కనిపించడం లేదు. ఈ లొసుగులవల్ల – సెక్షను 19 వల్ల కాని, సెక్షను 18 వల్ల కాని అక్కడ ఇంతకుముందే లీజుహోల్డర్సు ఎవరైతే ఉన్నారో 9.40
వారిని అధికారులు అనేక రకాల ఇబ్బందులు పెట్టే అవకాశం ఉంది. క్లాజు-9లో అధికారులు చేసిన దాని మీద అప్పిలేట్ అథారిటీ ప్రభుత్వం అన్నారు-అదే అంతిమం అన్నారు—న్యాయస్థానాలకు వెళితే చెల్లదు అన్నారు. ఆర్టికల్-221

క్రింద హైకోర్టుకు వెళ్లవచ్చు–హైకోర్టు సివిల్ కోర్టులను నిర్ణయించమని పంప వచ్చు ఇన్ ది నేమ్ అఫ్ స్మాల్ స్కేల్ ఆర్ ఎనీథింగ్....

మిస్టర్ స్పీకర్ :— చట్టాన్ని ఉల్లంఘించే వారికి కూడా ప్రొవిజన్ పెట్టాలి...

శ్రీ వి. శ్రీరాములు:-ఎవరైతే ఇల్లీగల్‌గా ఎంక్రోచ్ అయి లీజ్ రూల్స్‌కు వ్యతిరేకంగా ఇళ్లు కట్టుకున్నారో తీసివేయండి, కాదనడం లేదు. తొంభయ్ ఏళ్లకు లీజ్ ఇచ్చిన సందర్భంలో గతంలో ఇళ్ళు కట్టుకున్నారు, అమ్ముకొన్నారు.........

మిస్టర్ స్పీకర్ :-పర్సన్ ఆఫ్ లీజు వైలేట్ చేస్తే, వేరే వారికి అమ్ముకొంటే చట్టం వస్తుందని అనుకోక, 90 సంవత్సరాల వరకు ఎవరు డిస్ట్రిబ్ చేయరనుకొని, లీజ్ కండిషన్స్ వైలేట్ చేస్తే – the Goverment will step into it and no justice to the citizen.

శ్రీ వి. శ్రీరాములు:— అది కొంత న్యాయంగా ఉంది . . . .

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు (మెట్‌పల్లి) :— 19 వ క్లాజు చాలా ప్రమాదకరంగా ఉంది – అవి అన్ని క్లాజులను ఓవర్ రైడ్ చేస్తున్నది – the powers which are enjoyed by the Supreme Court under Art. 226 are now enjoyed by the Government.

Mr. Speaker :—It is only at the instance of the Government of India that they have incorporated this clause.

Sri Ch. Vidyasagar Rao :— Even then we have to examine it. It confers dangerous powers to the Government.

Mr. Speaker:—It is presumed the Government will act judiciously and act in a humanitarian way, not atrociously. You have got to depend upon the Government.

శ్రీ వి. శ్రీరాములు:—సివిల్ సప్లయిస్ విషయంలో గ్రామపంచాయతీలలో డీలర్సును నియామకం చేసే విషయంలో ఏమి జరుగుతున్నది? అందరికి తెలుసు.

Mr. Speaker:—Let the Act come into force and if it is applied, the Government will come and say. . .

శ్రీ వి. శ్రీరాములు:—19వ క్లాజు తొలగించిచేస్తే బాగుంటుంది.

శ్రీ నాయని నరసింహారెడ్డి:—అధ్యక్షా, ఈ అజామాబాదు ఇండస్ట్రియల్ ఏరియా నా నియోజకవర్గంలో ఉంది. ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లును– నమరసింహారెడ్డిగారు, రామచంద్రారెడ్డిగారు చెప్పినవిషయాలు ముఖ్యమంత్రిగారు

అంగీకరించినందుకు సంతోషం. ఆ ఏరియాలో చాలామంది ఇంతకుముందు ఉన్నవారు దళారులకు లీజుకు ఇస్తున్నారు—ఎక్కువ డబ్బు తీసుకుంటున్నారు. కనుక ప్రభుత్వం చెప్పే విధానంలో అర్థం ఉంది. మధ్య దళారులు డబ్బు తింటూ ప్రభుత్వానికి రాకుండా చేస్తున్నారు—దానిని అరికట్టవలసిన అవసరం ఉంది. ఇందులో వి.ఎస్.టి., ఆర్.టి.సి. హెడ్ ఆఫీసు, ఆర్.టి.సి. టైర్ రిట్రేడింగ్ యూనిట్, బైలాజికల్ ఇవాన్సు ఉన్నాయి. పరిశ్రమలకోసమని తీసుకుని ఇల్లు కట్టుకున్నారు, నామినల్‌గా పరిశ్రమలు నడుపుతున్నారు. అదంతా రెక్టిఫయ్ చేయాలి. ఇంతకు ముందు లీజ్ తీసుకున్న వారిని డిస్టర్బ్ చేయకుండా ఉండాలి. ప్లాట్ సిక్సులో ఓపెన్ ల్యాండ్ ఉంది. అర్జునరావుగారు స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్నప్పుడు చెప్పాను. కలెక్టర్ చక్రవర్తిగారు ఉన్నప్పుడు, ఇప్పటి కలెక్టరు కూడా పేపర్లలో ఎడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చారు—ఇది ప్రభుత్వ ల్యాండు, ఎవరూ కొనడానికి వీలులేదు అని, అయినా వారు అక్కడ ఎపార్టుమెంట్సు కట్టుకొని కోట్ల రూపాయల కుంభకోణాలు చేస్తున్నారు. ఇది హైకోర్టులో ఉంది. లీజ్ ఉర్దూలో ఉంది, ఎవరికి అర్థంకాదు—కలెక్టరు ఆఫీసులో ఒక ముసలాయన మాత్రం ఉన్నాడు ఉర్దూ తెలిసిన ఆయన. ఉర్దూలో ఉన్న టెర్మినాలజీని ఆసరాగా తీసుకుని అక్కడ కుంభకోణం చేసేవారు ఉన్నారు. ఆ ముసలి ఆయన్ను ఆకట్టుకుని అంతా కబ్జా చేసేందుకు చూస్తున్నారు. అక్కడ మునిసిపల్ ఆఫీసులు కట్టాలని అర్జున రావుగారికి చెప్పాను—అయినా జరగడం లేదు. ఇప్పటికైనా ఆ విలువైన భూమిని ప్రభుత్వం తీసుకుని, అక్కడ భవనాలు కట్టించి, ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలి. క్లాజు—19 క్రింద ప్రభుత్వానికి అధికారం ఉండాలి—గానీ ప్రభుత్వం మిస్‌యూజ్ చేస్తుందని అనుమానం ఉంది. ఎక్కడయినా నేచురల్ జస్టిస్ ఉంటుంది—ప్రభుత్వం అన్యాయం చేస్తే న్యాయస్థానాలు ఉన్నాయి. ఈ బిల్లును సమర్థిస్తున్నాను. ఇల్లు కట్టుకున్న వారి విషయంలో ఉదారంగా వ్యవహరించాలి. మిగతా భూమి పరిశ్రమలకు ఉపయోగించకపోతే తీసుకోవచ్చు. ఇళ్ల వారిని డిస్టర్బ్ చేయకండి. న్యాయం చేసే, సహాయం చేసే పద్ధతిలో చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):— అధ్యక్షా, ఇల్లు కట్టినవి రెగ్యులరయిజు చేయమని అంటున్నారు—బాధ వస్తున్నది. ఎలాంటి విషయం వచ్చినా రెగ్యులరయిజు చేయాలని అనని వారు ఈ విషయంలో ఇలా చెప్పడం భావ్యంగా లేదు. అటువంటివి చేయకుండా స్ట్రిక్టుగా ఉండాలి...

మిస్టర్ స్పీకర్ :—చట్టంలోనే చెప్పారు.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు:—వారు అలా అంటే చెపుతున్నాను...

మిస్టర్ స్పీకర్ :—బిల్లుగురించి చెప్పండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—వారు బదనాం అవడంతప్ప ఏమీ జరగదని చెప్పాను

1989 సం. అజామాబాదు పారిశ్రామిక ప్రాంత (కౌలు సమాప్తి మరియు క్రమబద్ధీకరణ) బిల్లు (ఆమోదించబడినది).

శ్రీ ఎమ్. ఓంకార్ :— అధ్యక్షా, ఈ బిల్లు సరైనటువంటిది. మనం ఎప్పుడైనా ఏ బిల్లు చేసినా అమలుచేసే విషయంలో వచ్చే చిక్కులు ఉంటాయి. అట్లాగే దీనికి ఉంటాయి. కానీ చట్టం యొక్క ఉద్దేశం, దాని క్లాజుల గురించి ఆలోచించినప్పుడు అన్నీ సరిగ్గానే ఉన్నాయి. దీనిని ఆమోదించడం ధర్మం. పైగా క్లాజు 9 గానీ 19 గానీ—వాటి గురించే కాకుండా నిజాయితీగా అర్హులైన వారికి నష్టం కలుగకుండా చూడాలి—అన్నప్పుడు క్లాజు 6 క్రింద టెరిమినేట్ చేస్తాము, ఇవిక్ట్ చేస్తాము—క్లాజు 4 క్రింద వారికి అవకాశం కూడా ఉంది. అటువంటి వారు ఫస్ట్ అప్పీలు కేసును పెట్టుకునే సౌకర్యం పెట్టాము. చెప్పకుండా లీగల్‌గా చేసే అవకాశం కూడా వుంది. అందుచేత ఈ బిల్లు సక్రమంగా ఉందని, చర్చ అవసరం లేదని, ఈ బిల్లును ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Sri P. Ramachandra Reddy :—Sir, I would like to draw attention of the Hon. Chief Minister to clause 4. క్లాజు 4 లో లీజ్ క్యాన్సిల్ చేసిన తరువాత టెరిమినేట్ చేసిన తరువాత — పొల్యూషన్ బేస్డ్ ఇండస్ట్రీస్‌కు ఇవ్వకూడదు. నాన్ పొల్యూషన్ బేస్డ్ ఇండస్ట్రీస్‌కు యివ్వాలి. టెరిమినేషన్ క్రింద కవర్ అయ్యే వాటిలో పొల్యూషన్ బేస్డ్ ఇండస్ట్రీస్ ఉంటే వాటి స్థానంలో మళ్ళీ పొల్యూషన్ బేస్డ్ ఇండస్ట్రీస్‌కు యివ్వకూడదు. కనుక నాన్ పొల్యూషన్ బేస్డ్ పరిశ్రమ పెట్టదలచుకుంటే ఇవ్వండి—to small scale ancillaries like electronic industries. But, for God's sake, do not put another pollution industry as a substitute. అట్లాగే వదిలివేస్తే
ఉ" అధికారులు ఏమైనా చేయవచ్చును—కాబట్టి క్లాజు 4 లో ఒక ప్రొవిజో పెట్టండి. Preference will be given to non-pollution industries. While giving subsequent leases there should be a ban on pollution industries and preference will be given to non-pollution industries.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— సత్యం చెప్పాలంటే యీనాడు అజామాబాద్ ఇండస్ట్రీలు వుండే ఏరియా కాదు.

Mr. Speaker :—Already there is a Pollution Act.

Sri N. T. Rama Rao :—We are already taking action.

శ్రీ ఎన్.టి. రామారావు :— ఉన్నప్పటికీ కూడా వారి మీద చర్య తీసుకుంటున్నాము. కాబట్టి Pollution will never be accepted.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:—మా ఫాదరు, గ్రాండు ఫాదరు ఉన్న కాలంలో అదంతా అడవిగా ఉంది. ఇండస్ట్రీస్‌కు మాస్టర్ ప్లాన్‌లో వుంది, అజామాబాద్‌కు. నేను ఎ.పి.ఐ.డి.సి కి చైర్మన్‌గా ఉండగా కూడా యీ ఎసిటిక్ ఏసిడ్ ప్లాంటును షిఫ్టు చేయాలని అన్నాము. నేను ఏమి అంటున్నానంటే ఈ క్లాజ్ 4 ప్రొవిజన్ పెడితే అక్కడికక్కడ సైడవ్ అవుతుంది.

నాకు తెలుసు పొల్యూషన్ బోర్డు వారు పర్మిషన్ యివ్వరని. ఏ ఇండస్ట్రీస్ ఉండవలసిన స్థలం కాదు అజామాబాద్. దీనికి ఒకవైపు యూనివర్శిటీ. యింకొకవైపు సికింద్రాబాద్ రెసిడెన్షియల్ ఏరియా యివన్నీ టచ్ అయి ఉన్నాయి. ఆ పొల్యూషన్ ఇండస్ట్రీస్ క్లోజ్ చేయడానికి వారికి కావలసివస్తే యింకొక చోట యివ్వడానికి యిందులోనే క్లాజ్ యెందుకు పెట్టరు? ఆఫీషియల్ అమెండుమెంటు యెందుకు తీసుకునిరారు. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు చూడండి, ఈ సెక్షన్ 4 క్రింద చాలా ప్రొవిజన్ పెట్టినారు; మరల సబ్‌లెట్ చేయడానికి; సబ్సిక్వెంట్ లీజెస్‌కు యింకొక క్లాజ్ పెట్టండి. ఎక్కడికక్కడే నిబంధన అయిపోతుంది.

Mr. Speaker :—Motion moved. The question is : "That the Azamabad Industrial Area (Termination and Regulation of Leases) Bill, 1989 be taken into consideration".

The motion was adopted and the Bill was considered.

CLAUSE 2

Sri Basheeruddin Babu Khan :—Sir, I beg to move :

"In sub-clause (g) for person includes", substitute "person means an individual and includes".

Mr. Speaker:—Amendment moved. The question is :

"In Sub-clause (g) for "person includes", substitute "person means an individual and includes".

The amendment was carried.

Mr. Speaker :—The question is :

"That Clause 2, as amended, do stand part of the Bill".

The motion was adopted and Clause 2 as amended, was added to the Bill.

CLAUSES 3 to 5

Mr. Speaker :—The question is :

"That Clauses 3 to 5 do stand part of the Bill",

The motion was adopted and Clauses 3 to 5 were added to the Bill.

CLAUSE 6

Sri Basheeruddin Babu Khan :—Sir, I beg to move :

"(1) in sub-clause (3), in the proviso, omit item (a) and renumber items (b) to (d) as items (a) to (c) respectively;

(2) in item (c) as so renumbered for "Clause (c)" substitute "Clause (b)";

(3) in item (c) as so re-numbered, omit the proviso.

Mr. Speaker:—Amendment moved. The question is:

(1) in sub-clause (3), in the proviso, omit item (a) and renumber items (b) to (d) as items (a) to (c) respectively;

(2) in item (c) as so re-numbered for "clause (c)" substitute "clause (b)";

(3) in item (c) as so re-numbered, omit the proviso the amendment was carried.

Mr. Speaker :—The question is :

"That Clause 6, as amended, do stand part of the Bill".

The motion was adopted and Clause 6, as amended, was added to the Bill.

## Clauses 7 to 11

Mr. Speaker :—The question is : That Clauses 7 to 11 do stand part of the Bill.

The motion was adopted and Clauses 7 to 11 were added to the Bill.

## Clause 12

Sri Basheeruddin Babu Khan :—Sir, I beg to move :

"In the explanation, in Clause (a) for means a body corporate and includes", substitute "means a company as defined in the Companies Act, 1956 and includes".

Mr. Speaker :—Amendment moved:

The question is:

"In the explanation, in Clause (a) for means a body corporate and includes", substitute "means a company as defined in the Companies Act, 1956 and includes".

The amendment was carried.

Mr. Speaker :—The question is :

That Clause 12 as amended, do stand part of the Bill ;

The motion was adopted and clause 12, as amended, was added to the Bill.

Clauses 13 to 23

Mr. Speaker :—The question is :

"That Clauses 13 to 23 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clauses 13 to 23 were added to the Bill.

Clause 1, Enacting Formula and Long Title:

Mr. Speaker :—The question is ;

"Clauses 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri Basheerudin Babu Khan ;—Sri, I beg to move :

"That the Azamabad Industrial area (Termination and Regulaion of Leases) Bill, 1989 be passed".

Mr. Speaker :—Motion moved. The question is ;

"That the Azamabad Industrial Area (Termination and Regulation of Leases) Bill, 1989 be passed".

(Pause)

The motion was adopted and the Bill was passed.

1989 సం. మోటారు వాహనముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు ఎల్.ఎ. బిల్లు సం. 24/1989.

Minister for Roads and Buildings (Sri A Ramanarayana Reddy):- Sir, I beg to move :

"That the Motor Vehicles (Andhra Pradesh Amendment) Bill, 1989 be taken into consideration".

Mr. Speaker :—Motion moved.

1989 సం. మోటారు వాహనముల
(ఆంధ్ర ప్రదేశ సవరణ) బిల్లు.
(ఆమోదింపబడినది).

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :— అధ్యక్షా, యీ మోటార్ వెహికిల్స్ ఆంధ్రప్రదేశ్ యాక్ట్ యొక్క యీ అమెండుమెంటు ముఖ్య ఉద్దేశ్యం యేమిటంటే రాష్ట్రంలో ఉన్న దాదాపు 82,460 గ్రామాలలో యీ నాడు రవాణా సౌకర్యం ఉన్నటువంటివి 24,500 లు పోగా యింకా దాదాపు 8,000 గ్రామాలకు రవాణా సౌకర్యం యేర్పాటు చేయాలని, దీనిని దృష్టిలో పెట్టుకుని మండల, జిల్లా ప్రజాపరిషత్తుల నుంచి ప్రజాప్రతినిధులందరూ కూడా యీ స్థానిక సంస్థలకు రవాణా సౌకర్యం ఉపయోగించుకునే విధానాన్ని అప్పగిస్తూ, వాటికి కొంతవరకు ఆర్థిక పరిపుష్టి యేర్పడుతుందనే వారి సమావేశాలలో కూడా చెప్పడం జరిగింది, దీనిని కూడా దృష్టిలో పెట్టుకుని అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం యేర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో దీనిని తీసుకురావడం జరిగింది. ఈనాడు ఉన్న మోటార్ వెహికిల్స్ సెంట్రల్ యాక్ట్ 1988 నుంచి తీసుకుని రాబడిన యాక్ట్ ద్వారా సెక్షన్ 2 సబ్ క్లాజ్ 42 లో ఐటెమ్ 3 వరకు చూస్తే కేవలం రవాణా సంస్థ యొక్క రాష్ట్రంలో స్టేట్ ట్రాన్స్‌ఫోర్ట్ అండర్ టేకింగ్ అనేది ఒక స్థాయిని కల్పించి, తర్వాత యీ బస్సు రూట్స్‌ను యివ్వడం అన్నది జరుగుతుంది. సెంట్రల్ యాక్ట్‌లోనే పురపాలక సంఘాలను కూడా యిన్‌క్లూడ్ చేయడం జరిగింది. అదేవిధంగా యీ నాడు జిల్లా ప్రజాపరిషత్తులకు మండల ప్రజాపరిషత్తులకు కూడా యీ రాష్ట్ర స్థాయిని కల్పిస్తే వారు కూడా యీ రవాణా సౌకర్యాలను యేర్పాటు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందనే యీ నాడు యీ అమెండుమెంటును తీసుకుని రావడం జరుగుతోంది. అంతే కాదు, గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి పంచాయితీరాజ్ రోడ్లకు సరియైన నిధులు యిచ్చే అవకాశం లేనటువంటి సందర్భంలో వీటిని మెరుగు చేసే విధానంలో మండల ప్రజాపరిషత్తులు కాని జిల్లా ప్రజాపరిషత్తులు కాని పంచాయితీరాజ్ వ్యవస్థ క్రింద ఉన్న రహదార్లను మెరుగు చేసుకునే దానికి యీ బిల్లు ద్వారా ఆర్థిక వనర్లు యేర్పాటు చేసుకునే దానికి అవకాశం కల్పించబడిందని మనవిచేస్తున్నాను. కాబట్టి యీ నాడు స్థానిక సంస్థలకు యీ రాష్ట్ర స్థాయి పరపతిని యిస్తే వారు యీ బస్సు రూట్లను వారే నడుపుకుని దాని ద్వారా వచ్చే ఆదాయంతో వారు రహదార్లను మెరుగుపరచుకునేదానికి అవకాశం ఉంటుందని, యీ బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతున్నదని తెలియ జేస్తున్నాను.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు :— అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— నాకు యీ బిల్లును బలపరచాలనే అభిప్రాయం కలగడం లేదు. ఎందుచేతనంటే ప్రభుత్వం పంచాయితీ రాజ్ సంస్థలకు సౌలభ్యం కలుగజేయడానికి యీనాడు బ్రహ్మాండంగా అవకాశం కల్పిస్తున్నాము అంటున్నారు. మంత్రిగారు చెప్పింది అర్థం కాలేదు. ఎందుచేతనంటే మన పంచాయితీరాజ్ సంస్థలు జిల్లా ప్రజాపరిషత్తు, మండల ప్రజాపరిషత్తు బస్సుకొని

దానిని నడిపి దానిమీద వచ్చే లాభంతో రోడ్లను బాగుచేసి బస్సులు నడుపుకునే పరిస్థితి అక్కడ ఎక్కడ ఉంది? అయితే బస్సు రూట్లు వేలం వేయాలి. బస్సు రూట్లు నేషనలైజ్ చేస్తున్నామని ఒకసారి నోటిఫై చేసి మరల దానిని వేలం వేసే ఎట్లా? ప్రయివేటు వారు యిదివరకు తాము వాటిని నడిపినామని కనుక తమకే యివ్వాలని కోర్టుకు పోతారు. మీరు జాతీయం చేస్తామని తీసుకని మరల మీరు యిప్పుడు ఎట్లా యిస్తారు? అది సులభం అయ్యే పని కాదు. మూడవది పంచాయితీ సమితి, జిల్లాపరిషత్తు వాటిని నడుపుతుందా? అవి తమ పనిని నిర్వహించుకోలేక పోతున్నాయి. అటువంటప్పుడు అవి యిప్పుడు బస్సులను ఎట్లా నడుపుకుంటాయి? టి.టి.డి. వారుబస్సులు నడుపుకోలేక ఆర్.టి.సి కి అప్పగించడం జరిగింది. ఈనాడు శ్రీశైలం ఎగ్జిక్యూటివ్ కమిటీ బస్సులు నడుపుకోవడం తమ వల్లకాదని దానిని ఆర్. టి. సి. ని తీసుకోమని బ్రతిమాలుతున్నది. ఇటువంటి పరిస్థితిలో జిల్లాప్రజాపరిషత్తులు, మండల ప్రజాపరిషత్తులు బస్సులు నడుపుకుని ఎట్లా రోడ్లు బాగుచేసుకోగలవు. అందువల్ల ప్రభుత్వానికి చెప్పేదేమిటంటే జిల్లా ప్రజాపరిషత్తులలో, మండలప్రజాపరిషత్తులలో ఉంటే అన్ని బస్సురూట్లు జాతీయం చేసి మోటారు వెహికిల్స్ మీద వచ్చే పన్నులో కొంత శాతం వారికి యిచ్చి ఆ విధంగా ఆదాయం కల్పించడానికి ప్రయత్నం చేస్తే ప్రయోజనం కల్గుతుంది.

ఆ రకంగా ఆదాయం రావడానికి ప్రయత్నాలు చేయండి. ఉన్న వాటినే వారు 10–00 ఉదయం
స్వయంగా నడుపుకోలేని పరిస్థితులలో జిల్లా పరిషత్తులు ఉన్నాయి. వారి సమస్యలను వారు తీర్చుకోలేకపోతున్నారు. ప్రస్తుతం ప్రయివేటు వారు నడుపుకుంటున్నారు ప్రయివేటు బస్సులు కొన్ని రూట్లలలో వారే సరిగా నడపలేక పోతున్నారు. అటువంటిది జిల్లా పరిషత్తుల వలన ఏమి అవుతుంది? జిల్లా పరిషత్తు ఆధ్వర్యములో ఉన్నటువంటి బోరింగులు బాగా నడపలేకపోతున్నారు. పంపులు వారు బాగు చేయలేకపోతున్నారు. పి. డబ్ల్యు. యస్. స్కీమ్సు సరిగా నడపలేకపోతున్నారు. మోటర్లు కాలిపోతే నెలల తరబడి వాటిని చూసే దిక్కు లేదు. యివే వారు సరిగా చూసుకోలేకపోతూ ఉంటే వారికి యింకా పని భారము పెంచే ప్రయత్నాలు ఎందుకు చేస్తారు? దీని క్రింద కొంత పర్సంటేజ్ అని ఏర్పాటు చేసి వారికి యిప్పించండి. రాష్ట్రము అంతటా ఆర్. టి. సి. చక్కగా బస్సులు నడిపిస్తున్నది. యింకా మిగతా రూట్లు ఏమైనా ఉంటే వీరికే యిచ్చి నడిపించే ఏర్పాట్లు చేయించండి. ఆ విధంగా పంచాయతీ రాజ్ సంస్థలకు పన్ను రూపములో వారికి ఆదాయం కల్పించండి. వారికి ఆర్థిక స్తోమత కల్పించి రోడ్లు బాగు చేయించండి. యస్.ఆర్.ఇ.పి., ఆర్.యల్.ఇ.జి.పి.స్కీమ్సు పోయిన తరువాత రోడ్సు బాగు చేయడము కాని, మరి యితర కార్యక్రమాలు తీసుకోవడము ఏమో గాని, వరదలు వస్తాయా, కరువు వస్తుందా అని దేవుళ్లాడడం తప్ప మరొకటి లేదు. ఉన్న రోడ్సు మెయిన్‌టెనెన్సు కోసము గాంగు కూలీలకు జీతములు ఇవ్వలేని పరిస్థితులు ఉన్నవి. ఆర్. ఆర్. యం. గ్రాంటు, మినిమమ్ నీడ్ గ్రాంటుల వల్ల వారికి అవి ఏ మూలకు సరిపోక జీతాలు యివ్వలేని పరిస్థితులు ఉన్నవి. వారే పన్ను వేసుకుని వారు బస్సు వేసుకొని [illegible]

రోడ్ల మీద నడుపుకోవడం అని అంటే అది డొంకలో పడడానికి పనికి వస్తుంది తప్ప మరెందుకు పనికిరాదు. పేసెంజర్సుకు ప్రమాదాలు జరగడానికి ఆస్కారం ఉంటుంది. ప్రయివేటు బస్సు ఆపరేటర్సు లిటిగేషను లేవడానికి పనికి వస్తుంది. ఒకే సంస్థ ద్వారా అంటే ఆర్.టి.సి. ద్వారా ఈ బస్సులన్నీ నడపనీయండి. వారికి మెకానిజం సెక్షను ఉంది, వారు పాడై పోయిన బస్సులను బాగు చేసుకునే అవకాశం ఉంది. వాటిని ఇనెస్పెక్షను చేసేందుకు వారికి అవకాశాలున్నాయి. ఆ సంస్థకే అప్పగించండి. స్థానిక సంస్థలకు పన్ను వచ్చే అవకాశం ఈ బిల్లు ద్వారా కల్పిస్తున్నందులకు ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్.టి. రామారావు :— అధ్యక్షా, అధునికంగా మన ఆలోచన అంతా అధికార వికేంద్రీకరణ కోసమే. ప్రజలు భాగస్వాములు కావాలి. ప్రతిదీ ప్రభుత్వమే చేయాలి. అన్నము కలపాలి. ముద్ద పెట్టాలి అన్నది కాకుండా మాకు బాధ్యత ఉంది. మాది దేశం, మాది సమాజం, మేము కూడా భాగస్వాములం అనే ప్రతిపత్తి మాకు ఇచ్చారు. గుర్తింపు యివ్వబడిందని అదే ఆలోచనగా — ఆ విధంగా ప్రజలకు యివ్వాలనే పరమార్థం తప్ప — —

శ్రీ యం. ఓంకార్ :— మేము అందరం మాట్లాడిన తరువాత తమరు మాట్లాడితే బాగుంటుంది......

శ్రీ యన్. టి. రామారావు : — దయచేసి నన్ను చెప్పనివ్వండి....మా అభిప్రాయాన్ని చెబితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో యిక్కడకు వచ్చాను. దయ చేసి మా అభిప్రాయం వినండి. యిందులో ఉన్నటువంటి పూర్వాపరాలు జరిగినవి చెప్పడానికి నేను వచ్చాను. కొన్ని డొంక రూట్సు ఉన్నాయి. వాటి మీద ప్రభుత్వము బస్సులు పంపుతున్నది. ప్రభుత్వము కూడా వాటిని డొంక రూట్సు అంటున్నది కాని వాటిని ఈనాటికి రోడ్సు అనడం లేదు. అవి బాగు చేయడం లేదు. శ్రద్ధ వహించడం లేదు. జిల్లా ప్రజా పరిషత్తుల అధ్యక్షుల తోను, జిల్లా మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులతోను అందరినీ పిలిపించి వారితో సంప్రతించడం జరిగింది. రోడ్ల విషయంలో మాట్లాడుతూ రోడ్లు చెడిపోతున్నా యని వారు అన్నప్పుడు మీకు కొన్ని అధికారాలు సంక్రమింప చేస్తాము. రోడ్లు చెడిపోతున్నాయని వాటిని బాగు చేయించలేకపోతున్నారని పూర్తిగా ప్రభుత్వము మీదనే అనకుండా మీకు కొన్ని అధికారాలు కల్పిస్తాము. ఆ అధికారాలు ద్వారా మీకు కొన్ని నిధులు ఏర్పాటు చేయాలనేది మా విధానం, ఆ నిధులతో మీరు ప్రత్యేకంగా రోడ్లు బాగు చేసుకోవడానికి వీలు అవుతుందనే చెప్పడం జరిగింది. సీటుకు ప్రభుత్వము పన్ను 250 రూపాయలో 290 రూపాయలో ఉంది. అంతకు తగ్గకుండా మీరు ఆ పన్నును వసూలు చేసుకుని ప్రభుత్వము వారికి యివ్వవలసినది పోగా ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెస్ క్రింద 70 పర్సెంటు పోతుంది కాబట్టి — మీరే స్వయంగా నడుపుకుంటూ పోతే ఆ 70 పర్సెంటు మిగులుతుందని, పాడైపోయినటువంటి రోడ్లు బాగు చేసుకోవడానికి, కొత్త

రోడ్లు నిర్మించుకోడానికి వీలు ఉంటుంది. ఆ విధంగా మీరు భాగస్వాములుగా వ్యవహరించుకుంటూ పోవచ్చునని చెబితే అందరూ హర్షించారు. అందరూ ఏకాభిప్రాయంతో వారు ఒప్పుకోవడం జరిగిందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. యివి అన్నీ పరిశీలించడం ఏనాడో జరిగింది. బిల్లు ఈనాడు వచ్చినది. మూడు నాలుగు సంవత్సరాల నుంచి కూలంకషంగా ఆలోచనలు జరిగినవి. జిల్లా పరిషత్తు అధ్యక్షులను, మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులను, విజ్ఞులను, పెద్దలందరితోను సంప్రదించి సమాచారం సేకరించిన మీదట జాతీయకరణ విధానంలో ప్రజలు భాగస్వాములు, ప్రజలనే చేసుకోనివ్వండి, వారికేమీ తెలియదు కాబట్టి మేమే యింకా అన్నము కలిపి పెట్టాలి అనే భావన మనలోంచిపోవాలి. వారినేచేసుకోనివ్వండి. వారినే నడపించుకోనివ్వండి. కేవలం వారు అసమర్థులు వారికి యివ్వడం మంచిది కాదనే భావన ఉండకూడదు. 70 శాతము ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెజ్ క్రింద పోతున్నవి. యిక మిగిలిన 30 శాతములో కంట్రాక్టరు కమీషను పోను ఎంత పని జరుగుతున్నది. ఈ విషయంలో నేను ఫైనాన్స్ కమీషను వారు వస్తే వారితో చెప్పాను. కేంద్ర ప్రభుత్వము మమ్మల్ని అడిగే దాని కన్నా ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెస్ క్రింద 25 టు 27 పర్సెంటు కన్నా ఎక్కువ ఖర్చు పెట్టకూడదని అంటు పెట్టండి; దాని ప్రకారం పని జరగనివ్వండి ; అని వారికి చెప్పడం జరిగింది. ప్రజలు డబ్బు, ప్రజలే ఖర్చు పెడతారు అని అనడం జరిగి ది. యిది చాలా అత్యున్నతమైన మార్గం. లోకల్ బాడీస్ సేవల విషయంలో పంచాయతీరాజ్ వ్యవస్థలను గుర్తింప చేసి, వారిని గౌరవించి, వారికి భాగస్వామ్యం కలుగచేయాలని అనుకుంటున్నాము. ప్రాథమికమైన, ప్రాముఖ్యతమైన విధానం. యిది జాతీయకరణ విధానం యిది. వారి రోడ్లు వారిని బాగుచేసుకోనివ్వండి, రోడ్లన్నీ చెడిపోతున్నాయన్నప్పుడు ఎన్నో రకాలు ఆలోచనలు చేసి ఈ విధంగా చేద్దాము అని చెప్పడం జరిగింది. ప్రతి గ్రామానికి రహదారి ముఖ్యంగా కమ్యూనికేషన్సు వారివి వారిని చేసుకోనివ్వండి. వారి బస్సులను నడుపుకోనివ్వండి. వారికి వచ్చిన డబ్బును వారిని వినియోగించుకోనివ్వండి యింకా కావాలంటే పూర్తిగా సహాయం అందించుదాము. అంతటితోనే బాగుపడతాయని కాదు, యింకా ఆర్థిక సహాయం అందించుతాము. మనం వారిని గుర్తించాలి. ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెస్ లేకుండా వినియోగించుకోవచ్చును. రోడ్లు, బిల్డింగ్సు కార్యక్రమాలు చేపడుతున్నాము. వాటికి ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెస్ క్రింద ఎంత ఖర్చు అవుతుంది? రోడ్లు, బిల్డింగ్సు చేపట్టే కార్యక్రమాలు ఇంజనీర్సు ద్వారా చేపడుతున్నారంటే వారి జీతభత్యాలు క్రింద ఎంత ఖర్చు అవుతున్నదనే విషయం ఆలోచించాలి అటువంటి ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెస్ లేకుండా ప్రజలే చేసుకోవాలి అనే విధానం చేపట్టి ఆ విధంగా స్థానిక సంస్థలను గుర్తించి, గౌరవించడం జరుగుతుంది కాబట్టి ఈ బిల్లును సమర్థించవలసిందిగా కోరుతున్నాను. ఎ.పి.యస్. ఆర్.టి.సి. రూట్సు క్రింద వచ్చినట్లయితే రూట్సుకు కూడా డబ్బు చెల్లించమని రూల్సులో ఉన్నాయి.

1989 సం. మోటారు వాహనముల (ఆంధ్రప్రదేశ సవరణ) బిల్లు. (ఆమోదించబడినది).

శ్రీ యస్. రాఘవరెడ్డి:—పంచాయతీరాజ్ సంస్థలకు రోడ్లు కొరకు యిచ్చినటువంటి రోడ్లు రోడ్లున్నను, రిగ్గులను వారు ఉపయోగించి ఆ సంస్థలకు ఎంత ఆదాయం తీసుకువస్తున్నారనే విషయాన్ని ఒకసారి ఆలోచించవలసిందిగా వారిని కోరుతున్నాను. వాటిని అజమాయిషీ చేసుకుంటూ బస్సులను వారు అజమాయిషీ చేసుకోగలరా; వేలము వేసుకోవడానికి......

శ్రీ యన్. టి. రామారావు:— వారికున్న అధికారాలను వారు ఉపయోగించుకోలేని దుస్థితిలో ఉన్నారని అంటున్నారా మీరు అందుకు నేను చాలా బాధపడుతున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి:— ఉన్నటువంటి అధికారాన్ని ఉపయోగించుకునే విధానంలో ఉన్నారూ? బస్సులు నడపడం అనేది వీరికి సాధ్యమా? ఉన్నటువంటి వాటినే అజమాయిషీ చేయలేకపోతున్నారే. ఎస్టాబ్లిష్‌మెంటు లేకుండా అన్నీ కార్యక్రమాలు చైర్మను ఒక్కడే నిలబడి చూసుకుంటాడా? ఏదో రెండు వందలో మూడు వందల రూపాయలో జీతము యిచ్చి పని నడిపించుకోవడానికి ఆస్కారం లేదు.

10—1( ఉదయ(

శ్రీ ఎన్. టి. రామారావు:—పూర్తిగా టాక్స్‌ను వారినే వసూలు చేసుకోవాలని అన్నాము. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్సులు నడుస్తున్నప్పటికీ టాక్స్ వారు చెల్లించాలని కూడావుంది. దయచేసి, తమరు అవగాహన చేసుకోండి. ఆ టాక్స్‌తో రోడ్లను నిర్మించుకోవాలి. దానిలో దమ్మిడీ కూడా ఇతర పనుల కోసము ఖర్చు చేయడానికి వీలు లేదని నిర్దిష్టంగా చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—వారినే బస్సులు నడిపి, టాక్స్‌ను వారికే ఇప్పించండి, ఆ రోడ్లను వారే బాగు చేసుకుంటారని అంటున్నారు. వారు చేసుకొంటారో లేదో గాని, అది మాత్రం సంభవం కాదు.

శ్రీ ఎన్. టి. రామారావు:— చేసుకొంటారు.

శ్రీ పి. ధర్మారావు (దుగ్గిరాల):— ముఖ్యమంత్రిగారు బిల్లును గురించి చెప్పారు. డీసెంట్రలైజేషన్ అనేది అందరి యొక్క ధ్యేయం. అధికంగా అధికారాలు జిల్లా పరిషత్తులకు, మండలాలకు కల్పించాలనే ఉద్దేశముతో ఈ బిల్లును తీసుకొని వస్తున్నామని మొట్టమొదట్లో చెప్పారు. కానీ వారు చేసిన ప్రసంగములో చివరి భాగము చూస్తే ఇవన్నీ ఎక్కడ చూచినా అవకతవకలు నడుస్తున్నాయి. ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చులు ఎక్కువ అయ్యాయి. భారము ఎవరో ఒకరు భరించకపోతే ఎట్లా? అందువల్ల జిల్లా పరిషత్తుల, మండలాల నెత్తిన పెడుతున్నాము అని వారి ఉపన్యాసములో రెండవ భాగములో వుంది. వారికి అవకాశాలు కలిగిస్తున్నామని అంటున్నారు గాని, చూస్తే ఇది వారి నెత్తిమీద బండ పెట్టుతున్నట్లుగా స్పష్టంగా వారి యొక్క ఉపన్యాసములో కనబడుతున్నది. అధికంగా అవకాశాలు కల్పించాలంటే, వారి ఆబ్జెక్ట్స్ ఏమిటో

ఫంక్షన్స్ ఏమిటో వాటికనుగుణంగా అవకాశాలు కల్పించాలి గాని, వారి ఫంక్షన్స్‌తో నిమిత్తం లేనిదాన్ని, వారికి ఆదాయం రానిదాన్ని తీసుకొని వచ్చి, వారికి ఇవ్వడం అంటే ఇది అవకాశం కల్పించినట్లు కాదు. వారి నెత్తిమీద బండ పెట్టినట్లు అవుతుందని నేను మనవి చేస్తున్నాను. వున్నటువంటి రూరల్ రోడ్ల మెయింటెనెన్స్, హాల్స్, ఎడ్యుకేషన్ పీటికి పవర్స్ అధికంగా ఇచ్చి, నిధులు, వనరులు ఇస్తే బాగుంటుంది. నిధులు, వనరులు, తక్కువ చేస్తున్నారు. అధికారాలను కుదించి హరింప జేస్తున్నారు. అధికారం లేకుండా చేస్తున్నారు వారికి. ఆ వైపు అది చేస్తూ, ట్రాన్స్‌పోర్ట్ ఎథారిటీని మాత్రం నడిపే అవకాశాన్ని ఇస్తున్నామని అంటున్నారు. ఇంత పెద్ద వనరులు, పెట్టుబడులు, ఎక్విప్‌మెంట్ వున్నటువంటి ఆర్. టి. సి. ఏ నష్టాల్లో నడుస్తూ వుంటే, జిల్లా పరిషత్తులు, మండలాలు వీటిని తీసుకొని వీట మీద లాభాలు తెస్తాయా? ప్రయోజనకరంగా నడపుతాయా? తెనాలి రామలింగడికి కృష్ణదేవ రాయలు ఒక గుర్రాన్ని ఇచ్చారు మేపుగోడానికి. తెనాలి రామలింగడు గుర్రాన్ని మేపినట్లుంటుంది. ఈ జిల్లా పరిషత్తులు, మండలాలు ట్రాన్స్‌పోర్ట్‌ను నడిపితే, వర్క్ షాపు, ఎక్విప్‌మెంట్, నిధులు కూడ లేకపోయె. పెద్ద వర్క్‌షాపు, పెద్ద మెకానిక్స్ భారిగా వుండే ఆర్.టి.సి.యే నడవలేని రూట్లలో వీళ్లు నడుపుతారా? మెయిన్ రూట్స్ ఇవ్వరట. ఎక్కడో ఫెయిర్ మీద రూట్స్, డొంక రూట్లు మాత్రమే ఇస్తారట. ఇది మరింత అసాధ్యమైన పని. అ బాధ్యతను ఆర్.టి.సి. తీసుకోవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. దీనివల్ల వీరు బేరసారాలలో పడి, అసలు పని వదులుతారు. వారికి ఇవ్వవలసిన ఆర్.ఆర్.ఎం. గ్రాంట్లను సగానికి సగం తగ్గించి ఇస్తున్నారు. ఒక వైపు ధరలు పెరిగి ఇన్‌ఫ్లేషన్ వచ్చి, బడ్జెటు పెరిగి పోతూ వుంటే ఇక్కడ మనకు ఇదివరకు రోడ్డు లెంగ్త్ వైయిజ్ ఇచ్చి, ఆర్.ఆర్.ఎం. గ్రాంట్లు మా గుంటూరు జిల్లాకు 5-6 సంవత్సరాల నుండి 72 లక్షలు మాత్రమే వస్తున్నది. మొదటి సంవత్సరంలో 40 లక్షలు ఇచ్చారు; 72 లక్షలకు గాను, దాన్ని 1988-89లో 36 లక్షలు అంటే సగానికి సగం తగ్గించి ఇచ్చారు.. పైగా వర్షాలు, వరదలు వచ్చి, రోడ్లకు ఎక్కువ ఖర్చులు అవుతూ వున్నాయి. ఆ గ్రాంటును సక్రమంగా ఇస్తే వారి నిధులను సక్రమంగా నిర్వహించుకోగలరు. గ్రాంటును కట్ చేస్తూ, ఎగనామం పెడుతూ, ఇదేదో అవకాశం కల్పిస్తున్నామంటే, వాళ్ల నెత్తిన బండ పెడుతున్నారు అన్న మాట. దీని వల్ల ప్రజలు ఇబ్బంది పడతారు. నాలుగవ వంతు గ్రామాలకు రాష్ట్రంలో బస్సు రూట్స్ లేవని మీరే అన్నారు. దానికి అనుగుణంగా రోడ్లు వేయాలన్నా రూట్సు కల్పించాలన్నా ఆర్.టి.సి. వారికి ఈ భారం వేయండి గాని, నిధులు ఇవ్వకుండా జిల్లా పరిషత్తులకు, మండలాలకు అప్పజెప్పితే ఇది సాధ్యమయ్యే పని కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :— అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ముఖ్యోద్దేశాన్ని రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా పరోక్షంగా ఇది ప్రయివేటు వారి పరం చేసే దానికి దారి తీస్తుందని మనవి చేయక తప్పదు. 3 సంవత్సరాల క్రిందటనే దీన్ని ఆలోచించామని అన్నారు. జాతీయం చేస్తున్నప్పుడు, నేను చెప్పాను ఏమంటే దీనివల్ల బస్సుల రాకపోకలకు చాలా ఇబ్బందులున్నాయని, డొంక రూట్లు వున్నాయి, ఈ రోడ్ల మీద బస్సులు నడవవు, జాతీయం చేయడం సాధ్యంకాదని అన్నాము. అప్పుడు నడిపిస్తున్న వారికి అవకాశం కల్గించి యింకో 2—3 సంవత్సరాల తరువాత తీసుకోండి అనిచెబితే, జాతీయం చేస్తేతప్ప ప్రయివేటీజం పనికి రాదని అప్పుడు చెప్పారు. ఇప్పుడు పరోక్షంగా ప్రయివేటు దానికి అంటే జిల్లాపరిషత్తులలో బస్సులను కొని నడపగల శక్తి, తాహతు వుందా అంటే లేదు. మీ ఉద్దేశమేమిటంటే, రోడ్ల మీద అజమాయిషీ మీ చేతిలో వుంది. వాళ్ళు నడపలేకపోతే, ప్రయివేటు వారికి అమ్ముకోవచ్చు. వాళ్ళ దగ్గర బస్సులను కొని నడపగల శక్తి లేదనేది నిర్వివాదాంశం. ఒకవేళ డబ్బు ఉంటే నడపాలంటే దానికి ఎంతో ఖర్చాకానా ఎన్నో యిబ్బందులున్నాయి. ఎంతో అజమాయిషీ చేసేది వుంది.

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి :— సభ్యులు మాట్లాడుతూ, దీన్ని ప్రయివేటు వారి పరం చేసే పరిస్థితులు ఈ బిల్లులో కల్పించడం జరిగిందని అన్నారు. అది ఈ బిల్లులో ఎక్కడా లేదు. ఇది జిల్లా పరిషత్తులకు, మండలాలకు రాష్ట్రస్థాయి ప్రతిపత్తిని కల్గించడానికి మాత్రమే ఇందులో అవకాశం ఏర్పడుతుంది తప్ప, ఏ పరిస్థితిలోనూ, ప్రయివేటు వ్యక్తుల పరం ఇచ్చే అవకాశం ఎక్కడా లేదు. ఈనాడు ఆర్. టి. సి. సెంట్రల్ యార్డులో ఏ విధంగానైతే మునిసిపాలిటీలకు రాష్ట్రస్థాయి ప్రతిపత్తిని ఇవ్వడం జరిగిందో అదేవిధంగా మండలాలకు, జిల్లా పరిషత్తులకు రాష్ట్రస్థాయి ప్రతిపత్తి యివ్వడం జరుగుచున్నది తప్ప, దీని ద్వారా ప్రయివేటు వ్యక్తులకు యిచ్చే అవకాశం ఈ బిల్లులో ఎక్కడా పొందుపరచడం జరగలేదు.

శ్రీ డి. చిన్నమల్లయ్య :— నేను, ప్రత్యేకంగా ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పడానికి పూనుకున్నారని అనలేదు. చివరకు పరోక్షంగా అక్కడకు వెళ్ళుతుంది అనే విషయాన్ని తెలిపాను. ఉదాహరణకు — నా నియోజకవర్గంలో ఒక రోడ్డు కూడా — డొంక రోడ్డు లేనటువంటి రోడ్డు లేదు. ఇపుడు ఏగో జాతీయం చేశారు. వారు ఏదో తంటాలు పడుతూ నడుపుతున్నారు. దాన్ని మీరు మండలాలకో, జిల్లా పరిషత్తులకో యిచ్చి, నడపదలచుకొన్నారు. ఉదాహరణకు — కోహిడా మండల్, తంగెల్లపల్లె మధ్యన కాజ్ వే వుంది. దానికి 36 లక్షల రూపాయలు ఖర్చు వుంటే, 14 లక్షలు ఇచ్చారు. పూర్తి డబ్బు యిస్తే పూర్తి అవుతుంది. ఇపుడు ఆ రోడ్డున నడపాలంటే ఎట్లా నడుపుతారు ? ఇలాంటివి మండలానికి 3—4 ఉదాహరణలున్నాయి. మనము చేయలేని పనిని

వారిని చేసుకొమ్మనమని, వారి నెత్తిన పెట్టినందువల్ల, వాళ్ళు ఏమి చేస్తారు? చివరకు మేము చేయలేము, మా దగ్గర బస్సులు లేవు, రోడ్లు వేసే పరిస్థితి లేదు, ప్రయివేటు వారికి ఇచ్చుకోండి అనే దశకు తిరిగే అవకాశముంది. కనుక వారు నడపడం కష్టసాధ్యమైన పనియని, సద్వినియోగం కాదని, ఉపయోగ పడదని చెబుతూ, ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఇపుడు మన మండల వ్యవస్థను, మనమే సృష్టించాము. ఆదర్శవంతమైందని మనమే అనుకొన్నాము. ఇపుడు 886 సమితుల స్థానంలో 1104 మండలాలను మనమే ఏర్పరచుకొన్నామనేది అందరకు తెలుసు. ఎందుకు ఏర్పరచుకొన్నాము? ప్రభుత్వము అనేది కేవలం హైదరాబాదులో కాదు. పేదవాడి గుడిసెముందు వెళ్ళాలి, వాళ్ళ సమస్యలను తెలుసుకోవాలి. అందువల్ల మండల పరిధిలో వుంటేనే వారి వారి పరిస్థితులను సరిదిద్దడానికి, ఆర్థికపరంగా వారిని మెరుగుపరచడానికి, అభివృద్ధి చేయడానికి అవకాశం వుంటుందని ఈ విధంగా చేశాము. కాబట్టి ప్రభుత్వము ఈనాడు....

(ఇంటరప్షన్స్)

అటువంటి స్థానికమైన పంచాయితీ వ్యవస్థను పటిష్ఠం చేయడం కోసము, అతి ముఖ్యమైన మోటార్ వెహికిల్ టాక్స్‌ను వసూలు చేసే అధికారాన్ని వారికే యిచ్చాము. జాతీయకరణ విషయంలో వారు చెప్పారు. ప్రభుత్వ పరంగా 1985-86 లో 121 బస్సులను జాతీయం చేయడం, 1986-87 లో 525 బస్సులను జాతీయం చేయడం, 1987-88 లో 936 బస్సులను, 1988-89 లో 50 బస్సులను జాతీయం చేశాము. కేవలం 1972-83 వరకు 1985 బస్సులు— 1972 నుండి 1983 వరకు 1985 బస్సులు మాత్రమే జాతీయకరణ చేస్తే, 1985-89 వరకు 2,088 బస్సులను జాతీయం చేయడం జరిగిందని అంటే, ప్రభుత్వ విధానాన్ని వారు శంకించవలసిన అవసరం లేదని దయతో చెబుతున్నాను. ఈ పరమార్థాన్ని వారు గుర్తించాలి; వారు డబ్బులు తీసుకుంటారు, వసూలు చేసుకొంటారు, వారి రహదారులను వారే బాగుచేసుకొంటారు. వారియొక్క పోటీ మీద ఒకరికి ఒకరు పోటీపడి మా రహదారులను మేమే 10.20. గం చేసుకోవాలి మాకు అధికారం ఇచ్చారు అనే ఉద్దేశం వారిలో కలుగుతుందని ఉదయం మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ వి. శ్రీరాములు:— అధ్యక్షా, ఈ బిల్లు...

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి:— అధ్యక్షా, వారు ఒరిజినల్ ఏక్టుమాత్రమే వారు చూస్తున్నారు. దానికి మళ్ళీ రెండు ప్రొవిజన్సు ఇచ్చాము ఏడ్ చేయమని. బహుశః అవి కూడ చూస్తే వారి చర్చకు ఉపయోగపడుతుంది. ఈ స్కీము ద్వారా మండల వ్యవస్థగాని లేక ఆర్.టి.సి. వ్యవస్థగాని ఏ వ్యక్తులుగాని ఈ

పంచాయతీరాజ్ రోడ్లలో నడిపితే టాక్సు కూడ ఆ స్థానిక సంస్థలకు పోయేటట్లు ఈ ప్రొవిజన్సులో చూపడం జరిగింది. అది కూడ వారు చూసి చర్చలో పాల్గొంటే బాగుంటుంది.

శ్రీ వి. శ్రీరాములు:— అది ఉంది. మేము చూడలేదని కాదు.

శ్రీ సి. ఆనందరావు:— జిల్లాపరిషత్తుగాని పంచాయతీసమితి కాని బస్సులు నడపాలని ఏమీలేదు. పబ్లిక్ అండర్ టేకింగులు నడపాలని డెఫినిషనులో ఉంది. వీటినికూడ పబ్లిక్ అండర్ టేకింగ్సు డెఫినిషన్‌లోనికి తీసుకురావడం జరుగుతోంది. "వాళ్ళు నడపజాలకున్నా ఫరవాలేదు." Provided that the Motor Vehicles taxable by the State Transport Undertaking shall not be less than the rates notified by the Government from time to time; and the tax so paid by the said undertaking or by any other operation on rural routes shall be permitted to Rural Road Development Fund to be constituted by the Government by notification and the fund shall be utilised for the purpose of deveropment of Rural Roads; ఇక్కడ వాళ్ళు ఏమి చెప్పినారు అంటే రేపు వాళ్ళు నడపకున్నా మండల పరిధిలో ఉన్న రోడ్ల మీద ఆర్.టి.సి. యే నడిపినా ఆ టాక్సు మండలంలోనికే పోతుంది. ఆ డబ్బుతో వాళ్ళు రోడ్డులు బాగుచేసుకుంటారు. దీనివల్ల వాళ్లకు నష్టము లేదు.

శ్రీ వి. శ్రీరాములు:— అధ్యక్షా, ఈ బిల్లు చాల చిన్నది. కాని దీంట్లో ఉన్నటువంటి విషయాలు మాత్రం మొత్తం రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలకు సంబంధించినటువంటి కీలకమైనటువంటి సమస్యలు అని మాత్రం నేను మనవి చేస్తున్నాను. ఈవేళ రాష్ట్ర ప్రభుత్వము చేస్తున్నటువంటి టాక్సు మోటారు వెహికిల్సు టాక్సు ఆ రోడ్లను బాగుచేయడానికి సరిపోతున్నదా? విశ్లేషించి చూసుకోండి. ఇప్పుడు వస్తున్న టాక్సు అయా రోడ్లను బాగుచేయడానికి సరిపోతున్నదా ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుని చూడాలని మనవి చేస్తున్నాను. రెండవది ముఖ్యమంత్రిగారు చెప్పారు. సెంట్రల్ ఏక్టు ప్రకారం మున్సిపాలిటీలలో ఇతర గ్రామపంచాయతీలలో వచ్చినటువంటిదానిని వారు ఖర్చు చేసుకోవడానికి ప్రొవైజో ఉంది కాబట్టి మేము పెట్టాము అన్నారు. కాని అసలు ఈ దేశంలో మున్సిపాలిటీలలో ఎవరైనా బస్సులు నడుపుతున్నారా?

ఆర్.టి.సి. నడుపుతుంది అంటున్నారు. అటువంటప్పుడు మండలానికి ఎందుకు యివ్వాలి?

శ్రీ ఎన్. టి. రామారావు:— దీంట్లో అనేకతపపలు అన్ని తీసివేశాము. ఎందుకంటే ఇప్పుడు సెంట్రల్ ఎం.వి. టాక్సు ఎట్లావుందో అంతకంటే తక్కువ వసూలు చేయడానికి వీలులేదు. ఇంకా ఎక్కువ వసూలు చేసుకోవాలి. ఇప్పుడు వారికి దీనివల్ల ఎక్కువ ఆదాయం కలిగించడం వారియొక్క రోడ్డులు వారు మరమ్మత్తు చేసుకోవడం జరుగుతుంది. ప్రతివాడు వచ్చి మనలను అడుగుతాడు రోడ్డులు వేయలేదని. సేకండు, స్టేటస్ ఇచ్చాము టాక్సు కలెక్షనుకి. మూడవది

ఏమిటంటే వారికి అవకాశాలు ఇవ్వకుండా మనం ఏమీ రోడ్డులు బాగుచేయకుండా మరి ఆ విధంగా ఇప్పుడు దేశాన్ని, రాష్ట్రాన్ని అట్టె పెట్టడం మంచిది కాదు అన్నది ప్రభుత్వ భావన. కాబట్టి వారికి అవకాశం యివ్వాలి. వారినే చేసుకోమనాలి. ప్రభుత్వం కేవలం హైదరాబాదులో ఉండి ప్రతి గ్రామానికి మేము చేస్తాము, ప్రతి మండలానికి మేము చేస్తాము అనేదానికంటే ఇప్పుడు మండలాన్ని ఒకటి నియమించారు, వారికి కొంత అధికారం ప్రతిపత్తిని ఇచ్చారు. వారికి సౌకర్యాన్ని కలిగించండి. వారికి ప్రత్యేకంగా టాక్సులు వసూలు చేసుకునే అవకాశం ఇవ్వండి, చేసుకోనివ్వండి. చూద్దాము, బాగా లేకపోతే అప్పుడు.

శ్రీ వి. శ్రీరాములు:— మీరు చెప్పేది కాదు. మినిష్టరుగారు ఆర్.టి.సి. బస్సులు నడుపుతుంది అన్నారు, ఆ రోడ్డులలో. దాని ఎమవుంటు మేము కలెక్టు చేసి రోడ్డులు బాగుచేస్తాము అన్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు: —కాదు. అ ఎమవుంటుకి తక్కువ కాకుండా టాక్సెస్ వసూలు చేస్తారు. స్టేటు టాక్సు కంటె ఒక దమ్మిడిమీద తక్కువ కలెక్టు చేయడానికి వీలులేదు.

శ్రీ వి. శ్రీరాములు :—లేదండి అలా అన్నారు. ఒకవేళ అది లేకున్న జిల్లా ప్రజా పరిషత్తుగాని, మండల ప్రజా పరిషత్తుగాని బస్సులు వాళ్ళే నడవ గలరా ? స్టేటు మొత్తంలో ఆర్.టి.సి. అంత యంత్రాంగం ఉన్న ఆ సంస్థ దానిమీద వచ్చిన టాక్సుతో రోడ్డులు బాగుచేయగలుగుతున్నదా. మన రోడ్డుల దుస్థితి ఏ విధంగా ఉన్నదో అర్థమవడంలేదా. ఇది కేవలము ప్రభుత్వము తన బాధ్యతను తప్పించుకోవడానికి చేస్తున్న పని. దీంట్లో న్యాయము లేదు. ఈ వేళ గ్రామ పంచాయతీలలో ఉన్న రోడ్లకు ఈ బిల్లు వల్ల ఏమీ జరగదు. పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పారు. ఇప్పటికే ఆ రోజ్‌గార్ పథకంవల్ల ఆ సర్పంచులు దెబ్బలాడుకుంటున్నారని, మా ఇల్లెందుల గ్రామం నుంచి కొత్తపల్లికి లింకు రోడ్డు వేసుకునే పరిస్థితి లేదు. రోజ్‌గార్ పథకంవల్ల పరిస్థితి ఛిన్నాభిన్నము అయింది.

శ్రీ యన్. టి. రామారావు :—నేను చెప్పాను. ఈనాడు ఏ వ్యవస్థ బాగుంది. ప్రభుత్వము చేపట్టింది. ఈనాడు, మరొకనాడు ఫ్లడ్స్ విషయంలో చేశాము. అది అధోగతిలో ఉంది. మనం వసూలు చేస్తున్నాము. దాంట్లో 70 శాతము ఎస్టాబ్లిష్‌మెంటు కోసం ఒక్క దమ్మిడి పని చేయకుండాపోతున్నది. మొన్న వెళ్ళినప్పుడు చెప్పాను గ్రామస్థులకు. 50 శాతం మీరు ఇవ్వండి మేము గ్రామీణ క్రాంతిపథకం క్రింద 50 శాతము ప్రభుత్వము ఎన్ని కోట్లు కావాలన్నా ఇస్తుంది అంటే వారు అంగీకరించారు. ఒక ప్రక్కన వారు అంగీకరిస్తుంటే, మా పనులు మమ్మల్ని చేసుకోనివ్వండి, మా భాగస్వామ్యం మాకు ఇవ్వండి ఈ దళారీలకు ఇంకా మధ్య ఎస్టాబ్లిష్‌మెంటుకి ఈడబ్బంతా తగలేయవద్దు అని వాళ్ళు అడుగుతుంటే కూడ మేము ఇవ్వము అవి అనమంటారా ? ఐ యామ్ వెరీ సారీ

ఫర్ దట్. ఈనాడు ప్రజాస్వామ్యాన్ని బాగా అమలుచేయలేక పోతున్నప్పటికి వారు ఈనాడు చేసుకోలేకపోతున్నప్పటికి వారికి చేసుకునే తాహతు వస్తుంది. మన బిడ్డ ఉంది. ఈవేళ 2 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు అన్నము తినలేకపోవచ్చు. కాని జీవితాంతం దానికి కలిపి తినిపిస్తామా ? మన బిడ్డలను మనం పెంచము, స్థానిక సంస్థలకు మనం అధికారం ఇవ్వాలి, వారి బాధ్యతలు వారికి అప్పచెప్పాలి, వారు చేసుకునేటట్లు చూడాలి. అది నిజమైనటువంటి ప్రజాస్వామ్యంగా ప్రభుత్వం భావించింది అని నేను సవినయంగా మనవి చేస్తున్నాను,

10.30 గం. ఉదయం

శ్రీ వి. శ్రీరాములు :—మండల జిల్లా పరిషత్తులలో బస్సులు నడుపుకోవడానికి సంబంధించిన బిల్లు చిన్న బిల్లని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. కాని యీ బిల్లు మొత్తం గ్రామాలను త్రుంగదీసే విధంగా ఉంది. ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే బిడ్డను పెంచాలి, పైకి తీసుకురావాలని అన్నారు. కాని బిడ్డ పెరగడానికి తిండి కావాలి, అందుకు డబ్బు కావాలి. గ్రామ పంచాయతీలకు డబ్బు లేదు. వారు స్ట్రీట్ లైట్స్ వేసుకునేందుకు కూడా డబ్బు లేదు. అటువంటప్పుడు యీ బస్సులు నడుపుకునే బాధ్యత వారి మీద పెడుతున్నారు. ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను తప్పించుకోవడానికి ఈ బిల్లును తెచ్చినట్లుగా ఉంది. వాస్తవంగా గ్రామాలను అభివృద్ధి చేయాలంటే ఆర్.టి.సి. బస్సులను, మండలాలలో గ్రామాలలో నడిపించాలి. దాని కొరకు కర్నాటక ప్రభుత్వం వారు సుమారు 160 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇక్కడ ప్రభుత్వం కూడా ఆర్. టి. సి. నుంచి వచ్చే ఆదాయంలో 5 శాతం, ఎక్సయిజ్ మీద వచ్చే ఆదాయంలో 5 శాతం చొప్పున పంచాయతీలకు పెట్టిస్తే వారికి సుమారు 4, 5 వందల కోట్ల రూపాయలు వస్తాయి. ఇపుడు సారాయి మీద వేసిన పన్నుల ద్వారా ప్రభుత్వానికి డబ్బు వస్తున్నదంటే సారాయిని గ్రామ ప్రజలే త్రాగుతున్నారు కాని పట్టణ ప్రజలు త్రాగడం లేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :—ఇపుడు మన రాష్ట్రంలో యీ ఆర్.టి.సి. మంచిగా నిర్వహించబడి కాస్త నష్టాలు రాకుండా ఉంది. ఇవన్నీ వారికి తగిలిస్తే వారు కూడా నష్టపడతారు. ప్రజాబలం మీద మనం విశ్వాసం ఉంచుదాము. మండల ప్రజా పరిషత్తులకే దీనిని వదలిపెడదాము.

శ్రీ వి. శ్రీరాములు:—గ్రామాలలో ప్రజలకు ఉపయోగపడే విధంగా రోడ్లు వేసుకోవడానికి, బస్సులు నడుపుకోవడానికి వీలుగా ఆర్.టి.సి. నుంచి వచ్చే ఆదాయంలో 2 శాతం, ఎక్సయిజ్‌నుంచి వచ్చే ఆదాయంలో 5 శాతం యీ మండలాలకు సమకూరిస్తే వారికి డబ్బు వస్తుంది. లేకపోతే ఆల్టర్‌నేటివ్‌గా 5 సంవత్సరాలు ప్రభుత్వం ప్రయివేటువారికి యీ బస్సులు నడపడానికి యిస్తే వారే యీ రోడ్లు వేసుకుంటారు.

1989 సం. మోటారు వాహనముల
(ఆంధ్రప్రదేశ సవరణ) బిల్లు.

శ్రీ ఎన్. టి. రామారావు:—దీనికి ఒక సంవత్సరంపాటు పరిమితి పెట్టి నిర్దిష్టంగా యీ బిల్లును తీసుకురావడం జరిగింది. 5 సంవత్సరాలపాటు ప్రయివేటు వారికి బస్సులను నడుపుకోవడానికి యివ్వడం సాధ్యంకాదు.

శ్రీ యు. సాంబయ్య (నేరెళ్ళ):— అధ్యక్షా యీ బిల్లు ఉద్దేశ్యం మండలాలలో, జిల్లా పరిషత్తులలో ప్రజలకు నిధులు సమకూర్చాలని ప్రభుత్వం అనుకుంటోంది. మండలాల పరిస్థితి మనం ఆలోచిస్తే వారికి టోటల్ బడ్జెటు రెండు లక్షల రూపాయలు లేక 3 లక్షల రూపాయలకు మించి లేదు. అయినపుడు యీ బిల్లుద్వారా మండలాలు, జిల్లాపరిషత్తులవారు బస్సులు నడుపుకోవడానికి ఉద్దేశించబడిందంటే బీమారు మనిషిని స్వయంగా బట్టలు కట్టుకోమన్నట్టు ఉంది. ఇది చాలా హాస్యాస్పదంగా ఉంది. ప్రభుత్వము వారే ఆర్.టి.సి. వారికి వచ్చే ఆదాయం నుంచి గాని ఎక్సయిజ్ నుంచి వచ్చే ఆదాయంనుంచి గాని యీ మండలాలకు యిస్తే బాగుంటుంది. ఇపుడు జిల్లా పరిషత్తువారే బస్సులు నడపాలంటే వారికి నేరుగా వర్కుషాపు కావాలి. ఆర్.టి.సి. కండక్టరు, జిల్లాపరిషత్ కండక్టరు వేరు వేరు పోస్టులు ఏర్పడతాయి. ప్రభుత్వంవారు చేపట్టిన సారా బాట్లింగ్ ప్రయోగం వల్ల కోట్లాది రూపాయలు నష్టం వచ్చింది. మండలాలోని రోడ్లు రిపేర్ చేసే పరిస్థితిలో వారు లేరు. జిల్లా పరిషత్తులకు, మండల పరిషత్తులకు ఫండ్స్ లేదు. కాబట్టి ఆర్.టి.సి. వారు బస్సులు నడపాలని వారికి వచ్చే ఆదాయంలో కొంత భాగం మండలాలలో రోడ్లు బాగుచేయడానికి యివ్వాలని కోరుతున్నాను. ఈ బిల్లు సబబుగా లేదని నేను భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు చేసిన ఉపన్యాసమును నేను శ్రద్ధగా విన్నాను. దానిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాను. కాని అది నాకు జీర్ణం కావడంలేదు. వాస్తవం చెప్పాలంటే యీ బిల్లును ఉపసంహరించుకోవడం ఉత్తమమైనది. ఈ మండల వ్యవస్థను ఏర్పరచకముందు ప్రభుత్వంవారే మొత్తం రోడ్లను తీసుకోవాలని జిల్లా పరిషత్తువారు తీర్మానం చేసారు. మా జిల్లాలో పరిస్థితి ఏమిటంటె జిల్లా పరిషత్తు తమ రోడ్లను ఆర్. అండ్ బి. వారిని తీసుకోవాలని అన్నారు. ఆర్. అండ్ బి. వారు రోడ్లను తీసుకుంటామని అన్నారు కాని దానికి గాను జిల్లా పరిషత్తువారి రోడ్ల బడ్జెటును కూడా ట్రాన్సఫర్ చేయాలని షరతుపెట్టారు. ఆ విధంగా బడ్జెటు లేకుండా రోడ్లను తీసుకోమని పంచాయతీరాజ్ వారు అనడం మూలంగా యింతకాలం రోడ్లు వేయని పరిస్థితి వచ్చింది. ఇపుడు ప్రభుత్వం వారు యీ జిల్లా పరిషత్తులకు, మండలాలకు కొత్త సమస్యను తీసుకువచ్చారు. తాను దూరడానికి అంత లేదుకాని తన మెడకు ఒక డోలు అన్నట్లు సామెతలా ఉంది యీ మండల్ వ్యవస్థ వారి పరిస్థితి. ఈ జవహర్ రోజ్‌గార్ యోజన పథకంవల్ల రాష్ట్ర ప్రభుత్వం చిక్కులలో పడింది. ఆ చిక్కులను అధిగమించడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధవహించాలి గాని ఆ బాధ్యతను యితరులమీద వేయకూడదు. వాస్తవానికి స్థానిక సంస్థలు

ఏమీ కూడా యీ బస్సులు నడుపుకోలేవు. బహుశా విజయవాడ, హైదరాబాదు, విశాఖపట్నం వంటి పెద్ద మునిసిపాలిటీలవారు, [illegible], చల్లపల్లి వంటి పట్టణాలవారు యీ బస్సులను నడిపించుకుంటె నడిపించవచ్చు. కాని మండలాల వారికి ఈ బస్సులు నడపడం సాధ్యం అయ్యే పని కాదు. ఇపుడు ఆర్.టి.సి. వారికి వచ్చే ఆదాయంలో వీటికి కొంత వాటా యివ్వాలని యిక్కడ సభ్యులు అంటు[illegible]రు. ఆర్.టి.సి. ప్రభుత్వమును[illegible] యిచ్చే బస్సులు యీ జిల్లా పరిషత్తులవారికి రోడ్లకోరకు యిస్తే [illegible] సంపాదన అమ్మగారి పసుపు కుం[illegible]లకు స[illegible] నట్లు అవుతుంది. ఆర్. టి. సి. ఆదాయంలో 2 శాతం యిమ్మంటే అది మునిగేటట్టు ఉం[illegible]ందని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఇక లారీలవారు యీ బస్సులు యిస్తారా [illegible]వ్వరా అనేది ఊహాతీతంగా ఉంటుంది. ఈ విధంగా ఉభయ భ్రష్టత్వం, అపర సన్యాసం క్రింద ఉంటుంది తప్ప ఏమీ లేదు. పైగా దీనివల్ల గ్రామాలలో ప్రయివేటు వ్యక్తులు రంగంలోకి వస్తారు. మీ ముద్రతోనే మేము నడుపుతాము అంటారు. జిల్లా పరిషత్తువారిని ప్రయివేటు బస్సులవారు రూట్లను కౌలుకు యిమ్మంటారు.

10.40 గం. ఉదయం గ్రామీణ ప్రాంతాలలో ప్రైవేట్ బస్సులు కమీషన్‌లతో ప్రవేశ పెట్ట బడతాయి. ముఖ్యమైన చోట్ల నేషనలైజ్ చేశారు. ఇంకొక మాట ఏమంటున్నారంటే, ఏడాది సూత్రము అన్నారు. సూత్రాలు పెట్టినా కాగితాల మీదనే ఉంటాయి తప్ప ఆచరణలో ప్రైవేటు వ్యక్తులు రంగం మీదకు రాబోతున్నారు. వారు రావలసిన పని లేకుండానే బతిమాలుకునే పరిస్థితి వస్తుంది. మన రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందిలో ఉన్నది, అనే దాంట్లో సందేహం లేదు. యీ ఆర్థిక వనరులు పెంచుకోవడం ఎట్లా, ఏ విధంగా చేయాలనేది? ధనిక వర్గాలమీద వచ్చే మార్గాలు చూసి ఆవిధంగా వాటికి తోడ్పడాలి. స్థానిక సంస్థలకు తోడ్పడండి ఇంకొకమాట ఏమంటున్నారంటే, ఎస్టాబ్లిష్‌మెంటు మీద 75 శాతం పోతుందన్నారు. అయ్యా, రేపు గ్రామ పంచాయతీలకు అప్పచెప్పితే దీనికి ఎస్టాబ్లిష్‌మెంటు, దీన్ని అనుసరించి అదికూడా పెరుగుతుంది. కింది లెవల్‌లో రాజకీయ నాయకులు అంతా నా తరఫున ఒకరిని వేసుకోమని, మండల ప్రజాపరిషత్తు తరఫున, జిల్లా ప్రజాపరిషత్తు తరఫున వేసుకోమని అంటే ఇది కాస్త అదనంగా కొత్త బరువు పెట్టుకోవడం తప్ప ఇంకొకటి కాదు. దయచేసి గౌరవ మంత్రిగారు దీన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె. చిత్తరంజన్ దాసు (కల్వకుర్తి) :—ఈ బిల్లు చదవడానికి, ముఖ్యమంత్రి గారు, మంత్రిగారు చెప్పడానికి చాలా చక్కగా ఉన్నది. కాని, ఇది ఎంతవరకు ఆచరణ యోగ్యమని ఆలోచించాలి? ఇప్పుడు పంచాయితీలకు, జిల్లా పరిషతులకు మీరు యీ బస్సులను హాండోవర్ చేసి? పని కల్పించడం ఉద్దేశ్యం మ[illegible]దే. జిల్లా [illegible]తులో చైర్మన్‌కు గాని, మండల ప్రజాపరిషత్తు చైర్మన్‌కు కా[illegible] పని లేదు. టీచర్స్ ట్రాన్సుఫర్స్ తప్ప ఏ[illegible] లేదు. పంచాయతిరాజ్ శాఖ మంత్రిగారు బిల్లును ఇం[illegible] ప్యాస్ చేశారు. ఇది మంచి పనే కాని, బస్సులకు

ఫైనాన్స్ ఏ విధంగా కల్పిస్తారు? మండల్‌లో డబ్బు ఎక్కడ ఉన్నది? రోడ్లు బాగు లేవు, బాగుచేస్తారా? దీనికి డబ్బు ఎక్కడ నుంచి వస్తుంది? షెడ్లు కట్టడానికి, ఇవన్నీ ఎక్కడ కల్పిస్తారు? ఇవన్నీ మీరు చేస్తున్న వాటికి ప్రైవేటు బస్సులు నడుస్తాయి. ఆర్.టి.సి. బస్సులు ఆల్ రెడి ఉన్నాయి. దానిపై మళ్లీ ఈ రూట్లలో ఇస్తే వెంటనే స్టే తెచ్చి చేస్తారు. ఇంత పెద్ద సిస్టమేటిక్ అయిన కార్పొరేషన్—ఆర్. టి. సి. లాసెస్‌తో నడుస్తున్నది. దయచేసి బస్సులు ఎలా నడుస్తాయో ఆలోచించండి. యీ మధ్య రోజ్‌గార్ పథకం ప్రవేశపెట్టి గ్రామాలకు డబ్బు ఇస్తుంటే ముఖ్యమంత్రిగారు వ్యతిరేకిస్తున్నారు. కాని, యీ బస్సులు ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేసిందా? అనవసరంగా యీ యీ బస్సులను వారి నెత్తిమీద రుద్దుతున్నారు. రిపేర్స్, లాసెస్‌ను అంతా భరించమని అంటున్నారు. మండల్లు, గ్రామ పంచాయతీలు దివాళాతీయకుండా ఆలోచించాలి. ఆర్.టి.సి. కి అప్పగించండి? ఇటువంటి ఆలోచన ప్రక్కకు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :—గౌరవ సభ్యులు, ఈ బిల్లు మీద వివరణ ఇస్తూ, ముఖ్యంగా యీ బిల్లు....

(ఇంటరప్షన్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :—అధ్యక్షా, తమ ద్వారా యీ ప్రభుత్వాన్ని, యీ ప్రభుత్వాధినేత అయిన ముఖ్యమంత్రిగారిని దయచేసి రాగద్వేషాలకు అతీతంగా ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. యీ వనరులు ఇవి అని చెప్పుతున్నారు. గ్రామ ప్రాంతాలలో నడిపే విషయం చెప్పుతున్నారు. ఎంతో ఎస్టాబ్లిష్‌మెంటు ఉన్న ఆర్.టి.సి. నేషనలైజ్ చేసినటువంటి అనేక రూట్లలో ఒక్క కిలో మీటరు పోకుండా మూలపడ్డ బస్సులు ఎన్ని ఉన్నాయో చెప్పగలుగుతారా? ఈ స్థితిలో — శ్రీ ఓంకార్ గారు అనేక ఉపమానాలు చెప్పారు. ఈ బస్సులు నడిపే పద్ధతిని, అధికారాన్ని గ్రామాలకు అప్పచెప్పారు. పంచాయతీ సమితులకు, దానితోపాటు జిల్లా ప్రజా పరిషత్తులకు అంటున్నారు. స్వయం పరిపాలన అనేదానికి గౌరవం అన్నమాట. 'మింగ మెతుకు లేదుగాని మీసాలకు సంపెంగ నూనె' లాగా ఉన్నది. ఇది వాస్తవమైన విషయం. జవహార్ రోజ్‌గార్ గురించి సభ్యులు చాలా చెప్పుతున్నారు. యీ జవహార్ రోజ్‌గార్ పథకంలో రోడ్ల కోసం యిచ్చిన డబ్బు చూస్తే— 'ఎండకు వస్తే దుమ్ము, వానకు వస్తే బురద' లాగా ఉన్నది. ఒక కిలో మీటరు రోడ్డు వేయాలంటే—ఎంత కష్టసాధ్యమో, ఎన్ని లక్షల రూపాయలు అవుతాయో, ఆలోచన చేసి మంత్రిగారు చెప్పాలని అడుగుతున్నాను. ఇవాళ ఇచ్చిన వన్నుల ద్వారా ఏ రకమైన ఉపయోగం జరగదు. అందుకని నేను ఒక సూచన చేస్తున్నాను. మీరు మండల ప్రజా పరిషత్తులకు, జిల్లా ప్రజా పరిషత్తులకు అధికారం అప్పచెప్పాలనేటటువంటి సత్సంకల్పంతో చేస్తున్నామంటున్నారు కదా. ఇది సత్ సంకల్పం కాదు కదా దుష్ట సంకల్పం అని మా అభిప్రాయం. అందుకని

ఒక సూచన చేస్తున్నాను. అయ్యా, మంత్రిగారు యీ పథకాన్ని మంత్రిగారి జిల్లాలో ఒక జిల్లా ప్రజా పరిషత్తులో లేక, ఒక మండల ప్రజా పరిషత్తులో ఎక్స్‌పెరిమెంటల్‌గా చేయండి? వారు ఎంత లాభం సంపాయిస్తారో? చూడాలి. ఇది చాలా పాజిటివ్ సూచన. తరువాత మొత్తం రాష్ట్రానికి వర్తింపచేయవచ్చు. పాడావిడిగా కాకుండా ఉపయోగం ఉండదు, ఇది ఆచరణ సాధ్యము కాదని, అస్తవ్యస్తమైన, ఊహాతీతమైన బిల్లు అని మనవి చేస్తున్నాను. కలలో ఊహించము—ఇది దేవతా వస్త్రాలలాగా ఉంటాయి ఆ బస్సులు, దేవతా వస్త్రాలలాగా రోడ్లు, దేవతా వస్త్రాలలాగా బస్సులు మిగులుతాయి. అందుకని, అయ్యా యీ సూచనను ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :—నేను తమ ద్వారా మంత్రిగారిని పాజిటివ్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. అసలు యీ రాష్ట్రంలో ఎన్ని మండలాలలో ఎన్ని జిల్లా పరిషత్తులలో బస్సులు కొనడానికి ఆర్థిక స్థోమత కలిగి ఉన్నాయి? మొట్టమొదట అది ఆలోచించాలి? ఇవాళ, ఆర్. టి. సి. వారు నూక్ అండ్ కార్నర్ రూట్లలో బస్సులను వేస్తే ఛేసిస్ దెబ్బతింటాయని, కమాన్ దెబ్బతింటుందని, మెయిన్‌టెనెన్సు ఎక్కువ అవుతుందని, ఆదాయం తక్కువ వస్తుందని, రోడ్లు బాగా లేవని, కాబట్టి, బస్సులను త్రిప్పలేమని ఆపివేశారు. అటువంటి పరిస్థితిలో రోడ్లు బాగు చేయకుండా యీ మండల్ వాళ్ళు బస్సు కొంటే, ఆ బస్సు ఏ విధంగా రన్ చేస్తారు? మండల్‌లో మీకు బస్సులను మెయిన్‌టెనెన్సు ఫెసిలిటీస్ ఎక్కడ ఉన్నాయి? రిపేర్ చేయడానికి వర్కుషాపు ఉన్నదా? ఇవాళ శ్రీశైలం దేవస్థానం తిరుపతి దేవస్థానం లాంటివే మెయిన్‌టెయిన్ చేయలేక, ఆర్.టి.సి. వారికి హాండోవర్ చేసే పరిస్థితి వచ్చింది. కాబట్టి, ఇటువంటి సమయంలో చిన్న మండలంలో రూ. 4, 5 లక్షలు పెట్టి బస్సులు కొంటే ఓవర్ హెడ్స్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఏ విధంగా రన్ చేయగలుగుతారు? శ్రీ వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లుగా గతంలో మీరు సారా పాకెట్లు తీసి, బాట్లింగ్ మాన్యుఫ్యాక్చర్ అని పెట్టారు. కొన్ని కోట్ల రూపాయలు-ప్రజా ధనం దుర్వినియోగం అయింది. పెట్టిన తరువాత సంవత్సరం కాకుండానే ప్లాంట్స్ అన్ని మూలపడి, ఇది ఉపయోగం లేదని, మళ్ళీ పాకెట్స్ మాన్యుఫ్యాక్చర్ పెట్టారు.

10-50 గం. ఉదయము దానివల్ల ట్యాక్స్ పేయర్ యొక్క మనీ, ఎక్స్‌చెకర్‌కు కోట్లాది రూపాయల నష్టం వచ్చింది. గౌరవసభ్యులు వెంకటేశ్వరరావు గారు చెప్పినట్లుగా ఒక్క జిల్లా పరిషత్తుకు, ఒక్క మండలానికి ఎక్స్‌పెరిమెంటల్‌గా యివ్వండి. అందులో లోటుపాట్లను అవగాహన చేసుకొని, తరువాత ఫుల్ ఫ్లెడ్జ్‌గా యింప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేద్దాము. ముఖ్యమంత్రిగారు ఒక సలహా యిచ్చారని అన్నారు. డ్రెయిన్స్ బాగు చేసే విషయంలో 50 శాతం రైతులు యివ్వాలని వారు అన్నట్లు విన్నాము. అది వారికి స్వంతంగా తట్టిన అభిప్రాయమే తప్ప, ప్రజల, వర్తిజా ప్రతినిధుల నుండి, లేదా సీనియర్ అఫిషియల్స్ నుండి

తీసుకున్న సలహా అయి వుండదు. కారణం ఏమిటంటే ఒక్కొక్క ఎకరానికి రూ. 300 నుండి రూ. 600 దాకా డ్రైయినేజ్ సెస్ వసూలు చేస్తున్నాము. 1989 డ్రైయినేజ్ సెస్ యాక్టు పెట్టినప్పుడు, బ్రహ్మానంద రెడ్డి గారు ముఖ్య మంత్రిగా వుండగా, వొంగోలు, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల ప్రజా ప్రతినిధులు, సమితి ప్రెసిడెంట్లు, ఎం.ఎల్.ఏలు, యం.పి. లతో ఒక మీటింగ్ పెట్టి, ప్రజల కాన్సెన్సస్ తీసుకొని, తరువాత తీసుకురావడం జరిగింది. 50 శాతం నిధులను రైతు యివ్వగలుగుతాడా? రైతు యిన్‌కం ఎంత? ఎగ్రికల్చరల్ యిన్‌కం అనేది స్టాటిక్ యిన్‌కం, ఒక సంవత్సరం తుఫాను వస్తే, రికవరి కావడానికి నాలుగు సంవత్సరాలు పతుడుంది. దయచేసి నేను చెప్పే విషయం క్లారిఫై చేయండి. మొట్టమొదట, మండలానికి బస్సు కొనడానికి ఎంత డబ్బు కావాలి? వీటన్నింటికీ వోవర్ హెడ్స్ ఎంత అవుతాయి? ఎంత ఆదాయం వస్తుంది? మెయిన్‌టెనెన్స్ ఫెసిలిటీస్ ఏమి వున్నాయి? ఆ మండలంలోని రోడ్ల పరిస్థితి ఏమిటి? ఆ రోడ్ల పైన వేయబోయే బస్సు నడిచే అవకాశం వుందా? వీటన్నింటినీ ట్రియల్ స్టడీ చేసి, ఎక్స్‌పెరిమెంటల్‌గా ఒక్క మండలానికి, జిల్లా పరిషత్తుకు యివ్వండి. మేము కాదని అనడం లేదు. ఆ రకంగా మీరు ప్రయత్నం చేయండి. ప్రజల డబ్బును దయచేసి దుర్వినియోగం చేయవద్దు. ఇదివరకే సారా బాట్లింగ్ ప్లాంట్ పెట్టి అపహాస్యంపాలు కావడం జరిగింది. దయచేసి పాజిటివ్‌గా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్) :— అధ్యక్షా, మోటర్ వెహికల్స్‌కు సంబంధించినంత వరకు దీన్ని సాధ్యమైనంతవరకు ఉపసంహరించుకోవడం మంచిది. కారణం ఏమిటంటే, 42 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం చేయలేనటువంటి పనిని చేస్తామని చెప్పుకున్న మనం అందరం కూడా చేయలేనటువంటి స్థితిలో ఇటువంటి చట్టాన్ని తెచ్చి, ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా నైరాశ్యానికి వారిని గురి చేయకుండా వుండాలి. ఎందుకంటే జాతీయం చేయబడనటువంటి కొన్ని రూట్లలో ఈనాడు వస్తున్న అనుభవాలను బట్టి చూస్తే, బస్సులను ఆపు చేసి ఒక్కొక్కరిని కొట్టి, తిట్టి, చేత కాకపోతే ఎందుకు పెట్టారని అడిగే రియాక్షన్ ప్రజల నుండి వచ్చిందనేది మనం కౌంట్ చేస్తే, ఈ పద్ధతికి మనం దిగజారము. ప్రజలు మన మీద అనేక ఆశలు పెట్టుకున్నారు. మనం గ్రామ గ్రామానికి బస్సులు నడపాలని అనుకున్నాము. మీ ఎన్నికల ప్రణాళికలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావన చేశారు. ప్రజల్లో ఆకాంక్షలను పెంచారు. ప్రజల్లో ఆకాంక్షలు పెరిగి, కావాలనుకున్న తరుణంలో, మండలాలు, పరిషత్తులు సెల్ఫ్ సఫిషియంట్ అయి రోడ్లు వేసుకొని, బస్సులను కొనుక్కొని నడిపించుకోండి అనేటటువంటి మాట ఏదయితే వున్నదో, అది బాధ్యతలను విస్మరించి అన్న మాట అనే దానికి తావు యిస్తుంది. దీనివల్ల గవర్నమెంటు మీద బురద చల్లడానికి వీలు వుంటుంది. గౌరవసభ్యులు ఓంకార్, రాఘవరెడ్డి గారు సాధకబాధకాలను గురించి చెప్పారు. ఇటువంటివన్నీ రాకుండా,

మీ పైన బురద పడకుండా చూసుకోవలసిందిగా కోరుతున్నాను. ఎంతో పెద్ద ఎస్టాబ్లిష్ యిన్స్టిట్యూషన్ అయిన ఆర్.టి.సి. కార్పొరేషన్‌ను, ఎన్నో మాటలు అన్నాము. ప్రజలు దాని మీద ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఇప్పుడిప్పుడే ఆర్.టి.సి. కార్పొరేషన్‌కు జవసత్వాలు వస్తున్నాయి. నష్టాలను పూరించుకోవడానికి యిప్పుడిప్పుడే జవసత్వాలు కూడతున్నాయి. ఈ దశలో యింత పెద్ద భారాన్ని మన తలపై పెట్టుకొని, మనం చేయలేనటువంటి పనిని, మనం చేస్తామని ప్రజలకు ఆశలు కల్పించకండి. ఆంధ్ర దేశంలోని ఆరు కోట్ల ప్రజలకు మనం పూరట, తపన కలిగించాము. ఇప్పుడు మనం దీన్ని దిగువకు పంపించడం అనేది ప్రజలకు మొండి చెయ్యి చూపడమే అవుతుంది. జాతీయం చేయబడిన వాటిని కూడా మీరు నడపలేని ఆర్థిక దైన్య స్థితిలో వుండి, డెస్పరేటివ్ మూడ్‌లో తెచ్చిన యాక్టుగా యిది వున్నది. డెస్పరేటివ్ మూడ్‌లో ఇటువంటి చట్టాలను తెచ్చిపెట్టి బదనాం కాకండి అని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇది మీకు మంచిది కాదు. 42 సంవత్సరాల స్వాతంత్ర్యంలో వారు కూడా ఏమీ చేయలేక పోయారు. ఈ విషయంలో పేదరికంలో వున్న, కుగ్రామాలలో నివశిస్తున్న, ప్రజలు దారిద్ర్య రేఖకు క్రింద వున్నారు. ఇటువంటి వారు స్వయం సమృద్ధి చేసుకొని రోడ్లు వేసుకుంటే, బస్ కొనుక్కుంటే టాగుంటుందని, రకరకాల సౌకర్యాలు తెచ్చుకోండనే మాట అధికారంలో వున్న మనం అనవచ్చా అనే విషయం ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను. అనడానికి వీలు లేదు. వారిని కష్టాల నుండి గట్టెక్కించడమే ప్రభుత్వ విధి విధానంగా వుండాలి. మీకు ఈ విధి విధానం నుండి ఎస్కేప్ కాకుండా అన్న మాటను నిలబెట్టుకోండి అనే విషయం యిక్కడి ప్రతిపక్షాలన్నీ చెబుతున్నాయి. ఇవన్నీ గమనంలోకి తీసుకొని ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను. ఉపసంహరించుకున్నందువల్ల పోయేది ఏమీ లేదు. ఉన్నది వున్నట్లుగా వుండనీయండి. జాతీయం చేసినటువంటి రూట్లలో ఏమి చేయాలనేది, ప్రజల ఆకాంక్షలను ఏ విధంగా పూర్తి చేయాలనే విషయాన్ని అందరం కలిసి కూర్చొని చేయడం మంచిది. అంతేగాని, హేస్టీగా ఈ నిర్ణయానికి వచ్చి, ఈ చట్టాన్ని అమల్లో పెట్టడానికి మనం ప్రయత్నం చేస్తే, ఏదో చేశాము అని చెప్పుకోవడానికి ఉపయోగపడదు. చేశామంటే, అది బాధ్యతకు సరిపోదు, బాధ్యతను విస్మరించిన వారు అవుతారు. నేను మనవి చేసేది ఏమిటంటే బాధ్యతల నుండి ఎస్కేప్ కాకుండా, డెస్పరేటివ్ మూడ్‌లో తెచ్చిన ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవడం అనేది మంచి ఆలోచన. వెంకటేశ్వరరావు గారు ఇంకొక విషయం కూడా చెప్పారు. ఎక్స్‌పెరిమెంటల్‌గా ఈ ప్రయోగాన్ని మీ మీ ప్రాంతములలో చేస్తే, దాని నుండి వచ్చే లాభనష్టాలను బేరీజు వేసుకొని ఆంధ్రదేశం అంతటికీ వర్తింపజేసేటటువంటి పద్ధతిలో మీరు చేయడానికి ప్రయత్నం చేస్తే మీ చిత్తశుద్ధిని ఎవరూ శంకించరు. ఏట్టి పరిస్థితుల్లో కూడా దీన్ని ఉపసంహరించుకోవడం మన ప్రభుత్వానికి క్షేమకరం. లేకపోతే శాపనార్థాలలో మునిగిపోయి బురద చల్లుకుంటామనే విషయం గమనించవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి) :—అధ్యక్షా, పెద్దలు గౌరవసభ్యులు మాట్లాడుతూ ఈ బిల్లు యొక్క లక్ష్యాలను సరి అయినటువంటి విధానంలో అమలు చేయలేకపోతామని చెప్పడం జరిగింది. ఒకటి రెండు విషయాలు ఈ సందర్భంలో చెప్పవలసిన అవసరం వుంది. నేను ముందే చెప్పినట్లుగా ఈ బిల్లును ప్రతిపాదించినటువంటి ఉద్దేశం ఏమిటంటే, ఈనాడు రాష్ట్రస్థాయి ప్రతిపత్తి కలిగినటువంటి రోడ్ ట్రాన్స్‌పోర్టు అథారిటీకి ఏ విధంగా ఆ ప్రతిపత్తిని కలిగించామో సెంట్రల్ యాక్టు ప్రకారంగా, అదే విధంగా పురపాలక సంఘాలకు కూడా ఈ ప్రతిపత్తి కలిగించబడిందో, అదే విధానంలో ఈనాడు స్థానిక సంస్థలైన మండల ప్రజా పరిషత్తులకు కూడా ఈ ప్రతిపత్తిని ఈ బిల్లు ద్వారా యివ్వడం జరుగుతుంది.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్. వారిని ఆటంక పరచడం లేదు, బిల్లు వుద్దేశాలను వివరించారు. వారుచాలా చక్కగా వివరించారు. మేము కూడా వాటికి సంబంధించిన సాధకబాధకాలను వివరించాము. మేము బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాము. ఉపసంహరించుకోవడానికి సిద్ధంగా వున్నారా? లేదా? తన నియోజకవర్గంలోని ఒక మండలంలో శాంపుల్‌గా పెట్టి అందులో లాభాలు తీసి తరువాత, వచ్చే సంవత్సరం ఈ బిల్లు పెట్టండి. ఈ ఒక్క సంవత్సరం ఒక నియోజకవర్గములో చూడండి. దీనికి సిద్ధపడతారా, 11—00 ఉ.
లేదా దయచేసి అది ముందు చెప్పమనండి. నా మనవి ఏమిటంటే సాంపిల్‌గా వారి నియోజకవర్గములో ఒక మండలం ఎంచుకొని నడపమనండి. వచ్చే సంవత్సరం ఈ బిల్లు పెట్టమనండి. ఇప్పుడు ఉపసంహరించుకోనేదానికి వారు సిద్ధపడతారా, లేదా ? లేకపోతే మేము ఏమి చేయాలో ఆలోచిస్తాము. దీనికి మంత్రిగారు ఏమంటారో ముందు చెప్పమనండి.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :—సభ్యులు దాదాపు 10 మంది మాట్లాడారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్ :—వారి పాలసీ అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మీరు ఎక్స్‌పెరమెంటల్ ఒక రోడ్డు మీద ఒక బస్సును నడిపించి ఆ లాభంతోటి మళ్ళీ రోడ్డు వేస్తే తప్పకుండా ఈ బిల్లును అంగీకరించకపోతే మాట్లాడండి. అసలు ఒక ఏడాది నడిపించి దాని మీద వచ్చే లాభం చూపించండి. ఆ రోడ్డు మెయిన్‌టినెన్స్, కొత్త రోడ్డు చేస్తామని చెప్పడం ఇది హాస్యాస్పదం కాక వాస్తవం అవుతుంది ?

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :—గౌరవసభ్యులు కోరినట్లు ఒక జిల్లా ప్రజాపరిషత్తులో కాని, ఒక మండల ప్రజాపరిషత్తులో కాని దీనిని ఎక్స్‌పెరమెంటల్‌గా చేయాలన్నా కూడా అక్కర అవసరం. ఎక్స్‌పెరమెంటల్‌గా రన్ చేయడానికి లేదు. ఇది ఎక్స్‌పెరమెంటల్‌గా రన్ చేయాలన్నా దీనికి

అవకాశంలేదు. ఎక్స్‌ప్రెస్‌గా టల్‌గా పని చేయాలంటే, జిల్లా ప్రజా పరిషత్తులు మండల ప్రజా పరిషత్తులు ఏవయితే ముందుకు వచ్చి మేము చేస్తామని చెప్పి అడుగుతారో వారికే పిటిషి దశం యిగుడం తప్ప ప్రభుత్వ పరంగా జిల్లా ప్రజా పరిషత్తుల మీద ఏ రూల్స్‌ను నోటిఫై చేయడం జరుగుతోందో ఆ రూల్స్‌ను ప్రభుత్వం వారి నెత్తిన రుద్దాలనే ఆలోచన లేదని ఈ సందర్భముగా ఖచ్చితముగా సభ్యులకు మనవి చేస్తున్నాను మరి సభ్యులు మాట్లాడుతూ ముఖ్యంగా ఈవేళ నేషనలైజేషన్ పాయింట్ మీద చెప్పడం జరిగింది. జాతీయకరణ విధానం మీద చెప్పడం జరిగింది. ఈరోజు జిల్లా ప్రజా పరిషత్తులు; మండల ప్రజా పరిషత్తులకు అధికారాన్ని ఇచ్చి మళ్ళీ ప్రభుత్వపరంగా కాని, ప్రైవేటు వ్యక్తులకు కాని ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పడ జరిగింది. కాని దానిలో ఏ మాత్రం వాస్తవం లేదు ఈ బిల్లు ప్రకారంగా చూస్తే. కేవలం ఈ స్థానిక సంస్థలకు అధికారాన్ని దత్తత చేసి తద్వారా ఎవరయితే ముందుకు వస్తారో, ఆర్థిక స్తోమత కలిగినటువంటి సంస్థలు ఉన్నాయో వారు ఈ యొక్క రూట్స్‌లో నడుపుకోడానికి అవకాశాన్ని, అధికారాన్ని యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈనాడు నేషనలైజేషన్‌లో, జాతీయకరణ విధానములో గత సంవత్సరములో కాని, ఈ సంవత్సరములో కాని ఏ రూట్స్ అయితే జాతీయం చేయడం జరిగిందో, ఈ రాష్ట్రం మొత్తం మీద ఏవయితే ఆర్. టి. సి. నడవడానికి రూట్స్‌గా వారికి అధికారం యివ్వడం జరిగిందో ఆ అధికారం తిరిగి తీసుకునేటటువంటి ఆలోచన ప్రభుత్వానికి చట్టపరంగా కూడా లేదని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. దీనికిగాను మరి ఈనాడు స్థానిక సంస్థలకు సరయిన విధానంలో క్రొత్తగా ఒక స్కీమ్ తయారు చేయడం జరిగింది. ఏ గ్రామాలయితే ఈనాడు రవాణా సౌకర్యములు లేకుండా ఉన్నాయో ఆ గ్రామాలను దృష్టిలో పెట్టుకొని ఈ 22 జిల్లాలలో దాదాపు 674 రూట్స్‌ను ఒక క్రొత్త స్కీమ్‌గా రూపొందించడం జరిగింది. ఈ 674 రూట్స్‌లో 901 బస్సులు ప్రయాణం చేసే విధంగా 23,214 కిలోమీటర్స్ దీని క్రిందికి వచ్చే విధంగా ఈ క్రొత్త స్కీమ్ తయారు చేయడం జరిగింది. మరి ఈ స్కీములో కూడా ప్రతి సంవత్సరం రెవ్యూ చేయాలి. ట్రాన్స్‌పోర్టు యాక్టు ప్రకారం గతములో ఆర్. టి. సి. కాని......

శ్రీ నాయని నరసింహారెడ్డి :— మంత్రిగారి ఉద్దేశం మాకు అర్థమై పోయింది.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :— అర్థం అయితే దాని గురించి ఆలోచన లేదు. అర్థంకాకా, మీరు ఓటింగు పెట్టుకోవచ్చు.

చైర్మన్ :—మిగతా సభ్యులు ఉన్నారు కదా వారిని అర్థం చేసుకోనివ్వండి.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :— అదే విధంగా 901 బస్సులను కూడా ఈ కొత్త స్కీమ్ క్రింద తీసుకోవడం జరుగుతుంది. ఈ 901 బస్సులను కొత్త స్కీము క్రింద జిల్లా ప్రజా పరిషత్తులకు, మండల ప్రజా పరిషత్తులకు ఇవ్వడం జరుగుతుంది. మరి దీనిలో ప్రతి సంవత్సరం రెన్యూ చేయాలి. రెన్యూవల్ పవర్ కూడా ప్రతి సంవత్సరం చేయాలి అని ఉంది. గతములో ఉన్నటువంటి చట్ట ప్రకారంగా ఇది మూడు సంవత్సరాలకు ఒకసారి రెన్యూవల్ చేసే అధికారం ఉంది. కాని ఈనాడు ఎటువంటి పరిస్థితులలోను ఈ స్థానిక సంస్థలు, వారు సరయినటువంటి విధానములో నడపలేకపోయినా ఎవరయినా ముందుకు వచ్చి నడపలేమని చెప్పి వారు తీసుకోకపోయినా ఈ స్కీమును తొలి సంవత్సరం అలా చేసి తిరిగి మళ్లీ ఆర్.టి.సి. ఇచ్చేటటువంటి అధికారాన్ని కూడా ఈ బిల్లు ద్వారా ప్రభుత్వానికి ఉన్నదని చెప్పి నేను ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. ఈనాడు ఏ ఒక్క రూట్‌ను కూడా ఇప్పుడు ఆర్.టి.సి. వ్యవస్థకు ఇచ్చిన రూట్‌ను తిరిగి తీసుకొని స్థానిక సంస్థలకు ఇవ్వడం లేదు. కొత్తగా ఒక పథకాన్ని రూపొందించడం జరిగింది. దానిలో ఈ 674 రూట్స్‌ను ఈనాడు స్థానిక సంస్థలకు ఇవ్వాలని చెప్పి ఈ బిల్లు ద్వారా పొందుపరచడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా రెన్యూ చేయాలని, రెన్యూవల్ చేయాలని అనుకోవడం జరిగింది. మరి పెద్దలు మాట్లాడుతూ ఒక్క జిల్లాలో కాని, ఒక మండలములో కాని ఎక్స్‌పెరమెంటల్ బేసిస్‌గా దీనిని నడపాలని కోరడం జరిగింది. ఈ విధంగా ఎక్స్‌పెరమెంటల్ బేసిస్‌గా నడపాలంటే దీనిని మనము చట్టప్రకారంగా తీసుకువచ్చి చేసినప్పుడే ఏ మండలములో కాని, జిల్లా, ప్రజాపరిషత్తులో కాని నడపాలి. ఆర్థిక స్తోమత కలిగినటువంటి వారు మేము నడుపుతామని చెప్పి వచ్చినప్పుడు వారికి ఈ రూట్స్‌ను దత్తత చేయడం జరుగుతుంది. ఆ అవకాశాన్ని ఈ బిల్లు ద్వారా తీసుకురాగలమే కాని ఎక్స్‌పెరమెంటల్‌గా చేయడానికి వీలు కాదని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్ . . . . . .

చైర్మన్ :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఇప్పుడు వస్తుందా !

శ్రీ ఎమ్. ఓంకార్ :— వారు ఒక రిలవెంట్ పాయింట్ లేవనెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా కాకుండా ఎక్స్‌పెరమెంటల్‌గా ఒక జిల్లాలో కాని, ఒక ప్రాంతములో కాని చేయలేమని అన్నారు. అది పొరపాటు. ఒకటి రెండు జిల్లాలకు పరిమితం చేసి, ఒకటి రెండు ప్రాంతాలకు పరిమితం చేసి చట్టాలు చేయడం, అమలుజరపడం కూడా జరిగింది. కనుక రాష్ట్రవ్యాప్తంగా చట్టం ఉంటే తప్ప చేయలేము అని అనడానికి వీలు లేదు.

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి :— ముఖ్యమంత్రిగారు రాగద్వేషాలకు అతీతంగా ఉండాలని గౌరవ సభ్యులు చెప్పారు. దానికి సరైన వివరణ ఇవ్వవలసిన అవకాశముంది. ఈనాడు ప్రయివేటు వ్యక్తులకు కాని, ఆ వ్యక్తి పరమైన 11-10 ఉ.

సంస్థలకు కానీ ఈ బస్ రూట్స్‌ను ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి లేదు అని ముందే చెప్పాను. స్థానిక సంస్థలకు ఈ రూట్స్‌ను ఇవ్వడం జరుగుతుంది. వ్యక్తిగత లాభాలకు ఈ రూట్లను అప్పచెప్పము. అదే విధమైన ఆలోచన ఈ బిల్లులో చేయడం జరిగింది. ఈ బిల్లును ఉపసంహారించుకొనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. స్థానికసంస్థల ఆర్థిక పరిపుష్టిని పెంపొందించడానికి అందరూ సహకరించాలని కోరుతున్నాను.

(సభాపతి అధ్యక్షు స్థానములో వున్నారు)

శ్రీ ఎస్. విజయరామ రాజు (నాగూరు) :—అధ్యక్షా, మంత్రిగారు చాలా ప్రయాస పడ్డారు. 1978 నుంచి నేను శాసన సభ్యుడిగా ఉన్నాను. ఇంత పనికిమాలిన బిల్లు ఇంతవరకూ ఈ అసెంబ్లీలో ప్రవేశపెట్టడం ఎప్పుడూ జరగలేదు. ఈ బిల్లు పాస్ చేస్తే ఆంధ్రప్రదేశ్‌లో రోడ్లు చాలా అధోగతిపాలైపోతాయని చెప్పక తప్పదు. మూడు మండలాలకు ఒక జీపు ఇచ్చారు. అవి కూడా కండెమ్డ్ స్టేజిలో ఉన్నాయి. ఫ్యూయెల్ భరించే స్థితిలో లేరు. "ఉట్టికెక్క లేనమ్మ స్వర్గానికెగిరింది" అన్నట్లు, జీపులనే భరించలేని స్థితిలో. ఈ ట్రాన్స్‌పోర్టేషన్ కూడా మండల ప్రజాపరిషత్తులకు, జిల్లాప్రజాపరిషత్తులకు ఇచ్చి, చేయమనడం సర్వకల్ల. దీనిలో ప్రజ్ఞత ప్రదర్శించాలి. పట్టుదలకు పోకుండా బిల్లును ఉపసంహారించుకోవాలి. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు అధ్వాన్నం పాలు కాకుండా చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. ప్రభాకర రావు :—అధ్యక్షా, ఎ మండలానికి రూ. 4 లేదా రూ. 5 లక్షలు పెట్టి బస్సు కొనే కెపాసిటీ ఉంది? జనరల్ ఫండ్స్ ప్రకారం చూస్తే, ఎవరికి ఉంది? మెయిన్‌టెనెన్స్ ఫెసిలిటీ, గ్యారేజి ఫెసిలిటీ పొజిషన్ ఎట్లా ఉంది? ఈ రోజుకి రోడ్ల పరిస్థితి ఎట్లా ఉంది ఆ మండలాలలో? బాపిరాజుగారు చెపుతున్నారు, మూడు మండలాలకు ఒక జీపు ఇస్తే, డీజిల్ ఆయిల్ కూడా పెట్టుకోలేని పరిస్థితిలో మండలాల ఆర్థిక పరిస్థితి ఉంటే, బస్ మెయిన్‌టెయిన్ చెయమంటే ఎట్లా చేస్తారు? దీనికి సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం తన బాధ్యతను కప్పిపెట్టుకొనడానికి ఈ బిల్లు ప్రవేశపెడుతున్నారు. ఈ రోడ్లను బాగు చేయడానికి ఆర్థికపరిస్థితి బాగాలేని విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి పట్టుదలతో చేస్తున్నారు. కనుక ఈ బిల్లును మేము మా పార్టీ తరఫున వ్యతిరేకిస్తూ, వాకవుట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్.ఐ పార్టీకి చెందిన సభ్యులు వాకవుట్ చేశారు).

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, ఈ బిల్లువల్ల ఏ ప్రయోజనం జరగక పోగా, నష్టం జరుగుతుంది. సమితులు ఏర్పాటు చేసే ముందు, ఎక్స్‌పెరిమెంటల్‌గా నడిపి చూశారు. ఆ ఎక్స్‌పెరిమెంట్ చేయకుండా ఒక్కసారే నెత్తిన పెడతామంటే సంభవం కాదు. రోడ్డుమీద బస్సు నడిపి, ఆ వస్సు డబ్బుతో బస్సు చేసుకోవాలట. మెయిన్‌టెయిన్ చేసుకోవాలట. ఇదెవరయినా వింటే

నవ్వే పరిస్థితి ఉంది. వాస్తవంగా సాధ్యంకాదు. ఎవరి పని వారే చేసుకొంటే ప్రభుత్వమెందుకండీ ? ఒక్కసారి ఆలోచించమనండి. పన్నులు కట్టడమెందుకు? ఇన్ని రకాలుగా పెట్టి, నీ పని నువ్వే చేసుకో అంటే అర్థం లేదు. దయచేసి ఈ బిల్లును ఉపసంహరించుకోవాలి. లేకపోతే ప్రభుత్వం తమ పద్ధతిలోనే ఉంటే మేముకూడా తప్పనిసరిగా వాకవుట్ చేయవలసిన పరిస్థితి వస్తుంది. ఎన్ని చెప్పినా మంత్రిగారు కాదంటున్నారు కనుక మా పార్టీ తరఫున మేము వాకవుట్ చేస్తున్నాము.

(సి.పి ఎం. పార్టీకి చెందిన గౌ। సభ్యులు వాకవుట్ చేశారు.)

శ్రీ వి. శ్రీరాములు:— అధ్యక్షా, ఒకవైపు ప్రజలకు అందుబాటులో మండలాలు చేశామన్నారు. వాటికే వనరులు లేకుండా ఉంటే, ఆర్. టి. సి. బస్సులు వారే నడుపుకోవాలి అంటే ఎట్లా సాధ్యం ? ఆర్.టి.సి. పన్నులతో రోడ్లు బాగుచేసుకొనే పరిస్థితి లేనప్పుడు క్రొత్త పన్నులు చేసే పరిస్థితి రాదన్నా, ఆల్టర్ నేటివ్‌గా రూ. 650 కోట్లు ఎక్సైజ్ డ్యూటీ క్రింద గ్రామాలలో వస్తుంది. దాని నుంచి 5 శాతం, 6 శాతం కేటాయిస్తే రూ. 30, రూ. 40 కోట్లు వస్తుంది. 2 శాతం ఆర్.టి.సి వారు ఇస్తే దాదాపు అదొక రూ. 20 కోట్లవుతుంది. ఆ మొత్తంలో రోడ్లు చక్కగా చేసుకోవచ్చు. ఆర్.టి సి. బస్సులు నడపవచ్చు. దానికి ఒప్పుకోకుండా గ్రామాలలో వారి నెత్తినే పెట్టి, వారి బాధ్యత నుంచి తప్పుకోవడానికి ప్రభుత్వం తీసుకొంటున్న ఈ చర్యకు నిరసన తెలుపుతూ మా పార్టీ తరఫున వాకవుట్ చేస్తున్నాము.

(బి.జె.పి. పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకవుట్ చేశారు).

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:— అధ్యక్షా, చాలా సాంగోపాంగంగానే చర్చలు జరిగాయి. విజ్ఞప్తులు చేశాము. ప్రభుత్వాన్ని మన్నించాలని కోరాము. హరిబరిగా చేసి, ప్రభుత్వం ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుంటే, ఎవరికి వారే యమునాతీరే లాగా ఉంటుంది. అసలే డబ్బు లేక క్రైసిస్‌లో గల ప్రభుత్వం ఒక డెస్పరేటివ్ మూడ్‌లో ఈ ప్రజల రాకపోకల సౌకర్యాల నిమిత్తం చేసిన ఈ బిల్లు మంచిదికాదు. మీ మీద బురద పడుతుంది. పునః పరిశీలించమని పదేపదే విజ్ఞప్తులు చేశాము. అందరితో పాటు మా పార్టీ తరఫున కోరాము. మన్నించేట్లుగా లేదు. అసలే దరిద్రంలోగల రాష్ట్రం ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకోలేకుండా పోయింది. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయా లన్నట్లుగా ఈ బుద్ధి పుట్టింది. ప్రజలను వారికి వారినే రోడ్లు వేసుకోమని, బస్ నడుపుకోమని, స్టాఫ్ పెట్టుకోమని చెప్పడం బాధ్యతారాహిత్యం అని చాలాసార్లు చెప్పాము. ఇప్పటికైయినా గమనిస్తే మంచిది. మంత్రిగారికి మరొక సూచన. ల్యాండు రిఫార్మ్స్ అయినా, ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి చేయడానికి ప్రయోగాలు జరుగుతున్నాయి. మొదట పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చినప్పుడు సమితులు కొన్ని ప్రాంతాలకే పరిమితం చేసి, సెల్ఫ్‌సఫిషియెన్సీ అయ్యే

మార్గం చూసిన తరువాతే విస్తరణ చేశారు. ఒక ప్రయోగం చేసేటప్పుడు డైరెక్టుగా ఇన్‌వాల్వ్ చేయకుండా, ముందు 1, 2 ప్రాంతాలకు పెట్టుకుంటే, దానివల్ల వచ్చే లాభం, మిగిలిన ప్రాంతాలకు విస్తరింపచేయడంలో కొజ్ఞత ఉంటుది. ఎన్ని చెప్పినా ఖాతరు చేయడం లేదు. ఇన్ని విషయాలు చెప్పినా, ప్రభుత్వాన్ని స్ట్రెంగ్తెన్ చేసే ప్రయత్నం చేసినా తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లని వారంటు, నాలుగు కాళ్ళు అనే లెక్కకు సరిపుచ్చుకోదు కనుక మా పార్టీ కూడా ప్రొటెస్టు చేసి వాకవుట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకవుట్ చేశారు).

శ్రీ నాయని నరసింహారెడ్డి:—అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ సభ్యులుకూడా ఈ బిల్లును వారి ఆత్మలో వ్యతిరేకిస్తున్నారు. కానీ పైకి మాత్రం మేకపోతు గాంభీర్యంగా చెబుతున్నారు.

( ఇంటరప్షన్స్ )

వచ్చేవి ఎన్నికలు. మిత్రమా, నష్టపోతారు. మిత్రవశంగా సలహాలిచ్చినా పట్టించుకోవడం లేదు. కాబట్టి వారి కష్టాలను వారినే అనుభవించనివ్వండి. మేము మాత్రం వాకవుట్ చేస్తున్నాము.

(జనతాదళ్ పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకవుట్ చేశారు).

మిస్టర్ స్పీకర్:— చిన్న సలహా. వద్దని, కావాలని చెప్పడం లేదు. బస్సులు వారు నడపడానికి అవకాశం ఇస్తే, మెయిన్‌టెనెన్స్ ఖర్చులెట్లా ? ఒక అంబులెన్స్‌లే మెయిన్‌టెయిన్ చేయ్యలేని పరిస్థితిలో, బస్సులు ఎట్లా మెయిన్‌టెన్ చేస్తారు? నాలుగు నెలలు నడుస్తాయి. తరువాత రిపేర్స్ ఖర్చులు ఎట్లా? నా అఫిషియల్ కారుకి, సంవత్సరానికి రిపేర్స్ ఖర్చు, దాని ధర అంత అవుతుంది. ప్రతి ఆరు నెలలకు బస్సు రిపేర్ ఖర్చులు ఎట్లా భరిస్తారు? కాబట్టి తొందర పడనక్కరలేదు. 'హెవెన్స్ ఆర్ నాట్ ఫాల్' ప్రాక్టికల్ డిఫికల్టీస్ ఉన్నాయి.

11-20 ఉ. శ్రీ ఎ. రాంనారాయణ రెడ్డి :— దీనిలో ఉన్నటువంటి 1,2 విషయాలు తమ దృష్టికి తీసుకు వస్తాను. ఈనాడు ఈ బిల్లు ద్వారా మనం స్థానిక సంస్థలకు అధికారం ఇస్తున్నాము. ఇప్పుడు నడుపుతున్నటువంటి బస్‌లు కానీ, ఆర్.టి.సి. స్వాధీనంతో ఉన్న బస్‌లు కానీ ఆ రూట్స్ ఏమీ మనం ఇందులో నుంచీ విడదీయడం లేదు. ఇప్పుడు ఆర్.టి.సి. స్వాధీనంలో ఉండి నడుపుతున్న బస్‌లు 12000 చిల్లర ఉన్నాయి

మిస్టర్ స్పీకర్ :— తిరుపతి దేవస్థానం బస్సులున్నాయి. అంత పెద్ద సంస్థే నడిపించలేక పోతున్నారు. ప్రాక్టికల్ డిఫికల్టి ఉంది. ఈ జిల్లా పరిషత్తులకు రెవిన్యూస్ ఏమి ఉన్నాయి? దానిని మెయిన్‌టెయిన్ చేయడానికి మండల్స్‌కు ఏమి ఉన్నాయి ? సింహాచలం అలాగే ప్రతి చోటా విత్‌డ్రా చేసుకొన్నారు, నేషనలైజేషన్ పేరుతో.

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి :— వన్ సబ్మిషన్ సర్. ఐటెం–4 లో ఫస్ట్ ప్రొవిజన్ లో కూడా చెప్పడం జరిగింది. దానిలో శ్రీశైలం దేవస్థానము కానివ్వండి, తిరుమల తిరుపతి దేవస్థానం కానివ్వండి వాళ్ళు కట్టేటటువంటి రోడ్ టాక్స్ ఏదయితే ఉన్నదో అది ప్రభుత్వానికి కట్టడం జరుగుతోంది. మనం ఇప్పుడు స్థానిక సంస్థలకు ఇచ్చేటువంటి ఈ రూట్లకు వాళ్ళు కట్టే టాక్సు ప్రభుత్వానికి కాకుండా రూరల్ రోడ్ డెవలప్ మెంట్ ఫండ్ అన్నది ఏర్పాటు చేసి స్థానిక సంస్థలకే ఈ యొక్క టాక్స్ ను ఇవ్వాలన్నది ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం. టాక్స్ ఈనాడు ప్రభుత్వానికి రావడం లేదు. ఏదయితే బస్ లు రూట్లలో నడపుకొంటున్నారో ఆ మండలాలకు, జిల్లా ప్రజా పరిషత్తులకు పోతే దానితో వాళ్ళు రోడ్ మెయిన్ టెనెన్సు, వెహికిల్స్ మెయిన్ టెనెన్స్ విషయాలు కూడా వాళ్ళు చేసుకోవచ్చు.

మిస్టర్ స్పీకర్ :— రోడ్ మెయిన్ టెయిన్ చేయడానికి వచ్చిన టాక్స్ వెచ్చిస్తే నడవడానికి వస్తుందా? మీకు షుగర్ సెస్, కోల్ సెస్ ఉన్నా అంత పెద్ద ఫండ్స్ వస్తున్నా ఉపయోగపడకుండా ఉంది. ఇది ఏమిటి? ఎంత వచ్చినా 5, 10 రూపాయలతో రోడ్ మెయిన్ టెయిన్ అవుతుందా ?

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి : — తమరు అన్నది షుగర్ సెస్ ఇవన్నీ కూడా ....

Mr. Speaker :—I am not coming in the way of passing the Bill. అపోజిషన్ సెంటిమెంట్స్ చూసి ప్రాక్టికల్ గా చూసి కొంచెం జాగ్రత్తగా చేయండి. మీరు తొందర పడేది లేదు. You think it over to reconsider the entire thing. It takes only one minute for me to pass the Bill. అప్పటి నుంచి కూర్చుంటే ఇప్పటికి పాసయిపోయేదే.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :— ఒక విషయం అధ్యక్షా, ఈనాడు షుగర్ సెస్ కానీ, కోల్ సెస్ కాని ప్రభుత్వ నిధులలోకి వస్తున్నది. ఇక్కడ వచ్చేటటువంటి టాక్స్ మాత్రం స్థానిక సంస్థలకే ఇస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :— ఎంత వస్తుంది? ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ ఏమనుంది? లాభం ఎంత వస్తుంది? దానితో రోడ్ మెయిన్ టెయిను చేయగలరా?

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :— ఇప్పుడు ఈనాడు తయారుచేసినటువంటి కొత్త స్కీం ప్రకారం రూ. 3 కోట్లు స్థానిక సంస్థలకు ఇచ్చేటటువంటి అవకాశం ఏర్పడుతుంది. మరి ఆల్ వెదర్ రూట్స్ కు రూ. 267ల చొప్పున టాక్సు కలక్టు చేస్తున్నాము.

Mr. Speaker :— I will not further pursuade you. It is left to you.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి:— ఈ రూ.267 లు కూడా స్థానిక సంస్థలకే ఇవ్వడం జరుగుతుంది. ఈ రూ. 3 కోట్లు కాకుండా ఇంకా ముందు కూడా అది పెరిగే అవకాశం ఉంది.

Mr. Speaker :— I will not come in your way so that you will not misunderstand me. I have given you suggestion that practically it is impossible for you to implement this Billl. I am telling you.

The question is:

"That the Motor Vehicles (Andhra Pradesh Amendment) Bill, 1989 be taken into consideratior".

The Motion was adopted and the Bill was considered.

Mr. Speaker :— Now I shall put the elauses to vote.

There is one Official amedment for Clause 2.

Clause 2

Sri A. Ramanarayana Reddy :— Sir, I beg to move :

(Add the following proviso to item (iv) of Clause 2.)

"Provided that the Motor Vehicles Tax Payable by the State Transport Undertaking shall not be less than the rates notified by the Government from time to time; and the tax so paid by the said undertaking or by any other operator on rural routes shall be remitted to Rural Road Development Fund to be Constituted by the Government by notification and the fund shall be utilised for the purpose of development of Rural Roads:

Provided further that in any route, half of its distance if maintained either by Mandala Praja Parishad or by the Zilla Praja Parishad such route shall be called a rural route; and all inter-mandala rural routes shall be operated by such Mandala Praja Parishad and all inter-Mandala Rural routes shall be operated by Zilla Praja Parishads."

Mr. Speaker :— Motion moved.

The Question is :

"Add the following proviso to Item (iv) of Clause 2.

Provided that the Motor Vehicles Tax Payable by the State Transport Undertaking shall not be less than the rates notified by the Government from time to time; and the tax so paid by the

said undertaking or by any other operator on rural routes shall be remitted to Rural Road Develepment Fund to be Constituted by the Government by notification and the fund shall be utilised for the purpose of development of Rural Roads;

Provided further that in any route, half of its distance if maintained either by Mandala Praja Parishad by the Zilla Praja Parishad such route shall be called a rural route; and all inter-Mandala Rural routes shall be operated by such Mandala Praja Parishad and all inter-mandala Rural Routes shall be operated by Zilla Praja Parishads."

(Pause)

The Amedment was carried.

Mr. Speaker :---The question is:

"That Clause 2, as amended, do stand part of the Bill."

(Pause)

Motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

Clause 3

Mr. Speaker :— The question is :

"That Clause 3, do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 3 was added to the Bill.

CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE

Mr. Speaker :—There are no amendments to Clause I, Enacting Formula and Long Title.

The Question is :

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Shri A. Ramanarayana Reddy :—Sir, I beg to move :

"That the Motor Vehicles (Andhra Pradesh Amendment) Bill, 1989 be passed."

ఆంధ్రప్రదేశ శాసనసభ శిక్ష విధించిన యువజనకాంగ్రెసు కార్యకర్తలను భారతీయ అత్యున్నత న్యాయ స్థానపు ఆదేశాలపై విడుదల చేయుటను గూర్చి.

Mr. Speaker :—The Question is :

"That the Motor Vehicles (Andhra Pradesh Amendment) Bill, 1989 be passed."

The Motion was adopted and the Bill was passed.

రూలింగు :

— ఆంధ్రప్రదేశ శాసన సభ శిక్ష విధించిన యువజన కాంగ్రెసు కార్యకర్తలను భారతీయ అత్యున్నత న్యాయస్థానపు ఆదేశాలపై విడుదల చేయుటను గూర్చి.

మిస్టర్ స్పీకర్ :— రెవిన్యూ మినిస్టర్ గారి బిల్ తీసుకొనే ముందు నేను సుప్రీం కోర్టు ఇచ్చిన బెయిలు గురించి రూలింగ్ ఇస్తాను.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్ : మీరు రూలింగ్ ఇచ్చే ముందు నన్ను ఒక నిముషం వినండి. దీని విషయంలో మనం 304 క్రింద ఈ సభలో వచ్చినప్పుడు డిస్కషన్ చేసాము. 304 క్రింద వచ్చినప్పుడు సాంప్రదాయం ప్రకారం ఎవరయితే నోటీసు ఇచ్చారో వారూ, మిగతా సభ్యులందరమూ మా మా అభిప్రాయాలను చెప్పాము. సంబంధమయిన అమాత్యుల వారు కూడా వారి అభిప్రాయం చెప్పారు. అంతటితో అయిపోతుంది తప్ప 304 లో రూలింగు అన్న క్వశ్చన్ ఎక్కడ అరైజ్ అవుతుంది ?

Mr. Speaker:– Not necessary. I have said that I am also going to give my opinion, I am giving. I am titled to give that.

Sri D. K. Samarasimha Reddy :–Sri, you can give your opinion and it should not come in the form of a Ruling. Who have raised any point of Order inviting the Hon'ble speaker's attention to give a Ruling sir ?

Mr. Speaker:—I reject our point. There is no substance in it.

శ్రీ ఎం. ఓంకార్ :— ఆ చర్చలో స్పీకర్ గారు కూడా రూలింగ్ ఇవ్వాలని చెప్పి మేము కోరాము.

Mr. Speaker:—Yes, I will give my Ruling.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి :— అధ్యక్షా, తమరి రూలింగ్‌తో బాటు ఒక తీర్మానం కూడా సభలో చేస్తే మంచిదేమో.

ఆంధ్రప్రదేశ శాసనసభ శిక్ష విధించిన యువజన కాంగ్రెసు కార్యకర్తలను భారత దేశ అత్యున్నత న్యాయస్థానపు ఆదేశాలపై విడుదల చేయుటను గూర్చి.

## RULING FROM THE CHAIR

Mr. Speaker :—The Supreme Court in its order dated the 25th April, 1989 directed the issuance of notice returnable on 18-7-1989 to the Secretary, Andhra Pradesh Legislative Assembly, the Superintendent of Jails, Musheerabad, Sri N. V. Narayana Rao, Government Chief Whip, Attorney General of India and the Advocate - General of Andhra Pradesh. The Supreme Court also issued notice to the Speaker of Legislative Assembly, Hyderabad to be served through the Secretary. The Supreme Court also directed that the detenues may be released forthwith and period of imprisonment will remain suspended until further orders.

Consequent upon which an adjournment motion was moved by Sri Ch. Vidyasagar Rao and others on 7th September, 1989 under rule 63 of Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Assembly to take up this issue urgently for discussion. While rejecting the said adjournment motion, the notice was converted into, under rule 304 of the rules. Before I dwell upon the sum and substance of discussions, which have taken place in the House, I may mention the brief facts of the case.

On the evening of 29th March 1989 while the Assembly was in session certain Youth Congress (I) Volunteers forcibly entered the precincts of the Assembly in 4 vehicles causing injuries to the Watch and Ward Staff and Police Personnel on duty and started shouting slogans near Assembly Hall. Due to this shouting the Proceedings of the Assembly were disturbed and the House had to be adjourned for ascertaining the cause for such disturbance. When the Assembly met later Shri C Ananda Rao, Minister for Law and Legislative Affairs moved a Resolution that the 32 Youth Congress (I) Volunteers may be sentenced to imprisonment for a period of 30 days and the 4 vehicles used by them may be seized and confiscated to the Government. The Resolution was adopted unanimously. In pursuance of the Resolution a warrant of commitment was issued requiring the Superintendent Jails, Musheerabad, Hyderabad to take into custody the 32 Youth Congress (I) Volunteers. Later the 32 Youth Congress (I) Volunteers were sent to the District Jail, Musheerabad, Hyderabad for undergoing sentence for 30 days as recommended by the Assembly.

A writ petition was filed in the High Court of Andhra Pradesh by one Shri P. Sudhir Kumar, challenging the decision of the

ఆంధ్రప్రదేశ్ శాసన సభ శిక్ష విధించిన యువజన కాంగ్రెసు కార్యకర్తలను భారతీయ అత్యున్నత న్యాయస్థానపు ఆదేశాలపై విడుదల చేయుటను గూర్చి.

Assembly in sentencing the intruders for 30 days and requesting for their release. In this writ petition the Speaker, Legislative Assembly and the Secretary, Legislature Assembly, were cited as respondents among others. In view of the fact that as the Andhra Pradesh High Court has no jurisdiction to implead Speaker or the Secretary, Legislative Assembly, no cognisance was taken upon the said notice and as such, I did not enter appearance or file any counter on behalf of myself or the Secretary, Legislature. After hearing the Advocate General of Andhra Pradesh who appeared on behalf of Sri K.V. Narayan Rao, Government Chief whip who was also made a party to the proceedings, and after hearing the arguments on both sides, the High Court of Andhra Pradesh dismissed the writ of Habeus Corpus filed under art. 226 of the Constitution of India.

At the time, when the said order of the Supreme Court was communicated to the Secretary, Legislative Assembly, the House was not in session and by that time, the detenues had already under gone 29 days of imprisonment. Knowing the said order of the Supreme Court, a telephonic message was given to me by the Secretary to Legislature, Hyderabad while I was camping at Sattupally. I thought that there should not be any conflict between the Legislature and the Superior Courts and directed the Secretary to Legislature to implement the said order of the Supreme Court to release the detenues. After giving sufficient opportunity to the Floor Leaders in the House to express their opinion, I have come to the following conclusions.

The Constitution of India which is a harmonious document, stands as a brilliant and shining example for cumulative wisdom of eminent jurists, statesmen and patriots. The Constitution envisages a federal structure with the union and federating States and the legal soverignity is divided between them. The doctrine of separation of powers seemingly postulates the preclusion of any conflict and jurisdiction amongst law making, executing and administering functions.

When the Legislative, Executive and Judicial wings of the Government function within pre-determine and specified limits of a written organic documents, the possibilities of friction seem to be most remote. In India the Lagislature is supreme in regulating its own procedure. Courts are specifically prohibited from questioning the validity of the procedure. The power to determine the validity of law is vested in the Supreme Court. This power is known as review of Legislation subject to article 194 (3) of the Constitution of India. It is interesting to note that the first Prime Minister of India viz.,

Pandit Jawaharlal Nehru, expressed himself strongly against vesting the power of Judicial review in the judiciary. He said "No Supreme Court and no judiciary can stand in judgement over the sovereign will of Parliament representing the entire will of the community." If we go wrong here and there it can point it out, but in the ultimate analysis, where the future of the community is concerncd, no judiciary, can come in the way. But we must respect judiciary, the Supreme Court and the other High Courts in the Land. As wise people their duty is to see that in a moment of passion, in a movement of excitement, even the representativee of the people do not go wrong they might. In the detached atmosphere of Coutrs, they should see to it that nothing is done against the Constitution, that may be against the good of the country, that may be against the community in the larger sense of the term. Therefore, if such things occur, they should draw attention to that fact, but it is obvious that no court, no system of judiciary can function in the nature of a third House as a kind of Third House of correction.

The need of the hour is mutual respect and harmony between the Legislature and the judiciary which are the two vital limbs of the Government endeavouring for the upliftment of the society that is free from all injustices and inequalities. Each wing should function with in its own field and see that Democratic ideals are protected and safe-guarded in our democracy.

It should be known that the Legislature has the power and jurisdiction to commit for its contempt and to take action for the breach of privilege inside the House or outside the House. The High Court or Supreme Court cannot go into the question of correctness propriety or any action taken in respect of the breach of privilege or contempt of House. The Higher Courts cannot in any petition under Art. 226 or Art. 32 of the Constitution of India sit in appeal over the decision of the Legislative Assembly. The Legislature has its own procedure and it is sole judge whether a contempt has been committed or not.

In fact after the Forty-foutth Amendment of the Constitution, it has been made very clear by the judicial pronouncement that no legislation will be required for laying down the privileges ments of the Legislature and if the privileges so evolved do not constitute law within the meaning of Art 13. Courts would not be in a position to

ఆంధ్రప్రదేశ్ శాసన సభ శిక్ష విధించిన యువజన కాంగ్రెసు కార్యకర్తలను భారతీయ అత్యున్నత న్యాయస్థానపు ఆదేశాలపై విమర్శ చేయుటనుగూర్చి.

interfere even if the fundamental rights are infringed. As such the other provisions of the Articles viz 19 (1) and 21 which are general must yield to Art. 194 (1) and later part of clause (3) which are special. Parliament and Legislative Assemblies are elected bodies and they are the law making bodies. If the elected bodies viz., Parliament and State Assemblies are to be interfered in a casual way like the one in the instant case, is it possible for the law making bodies to function effectively which will lead to disastrous consequences, For instances if outsiders get entry into the precints of the Assembly and if they tried to distrub the proceedings of the House by criminal force, then what is the way out to protect the elected members and also to create conditions for the effective functioning of the Assembly. Is the Speaker subject to go and lodge a complaint in a Police Station for the alleged offence against the criminal acts and wait for couple of years to get the criminal justice to adjudicate the matter and till that time the Assembly is to be closed. As stated early. these are 3 distinct wings established to govern and the Constitution has laid down certain parameters allocating each its own area of operation. Then how Could the Supreme Court arbitrarily and without any constitutional backing venture to issue notice to the Speaker of the House to appear before the Supreme Court in person or through counsel. where and from which source do they derive these powers to summon the Speaker. Is it not clear violation of Constitutional provisions transgessing their limits and if so, what the consequenses for violating the law of land. These are very serious matters and the courts cannot be left free to dabble with the powers of the Legislative wing. The Parliament and Legislatures, in their own right, are supreme and not sub-ordinate to the judiciary.

This House has shown restraint on number of occasions, inspite of the provocations extended by the judicial pronoucements, just to maintain the higher standards and also to see that we do not become instruments of creating dishormony and to see that those high standards which are laid down in the constitution are maintained. In the instant case, if the Supreme Court Judges were to atleast go through the records or given opportunity to the necessary parties to the proceedings, most probably, they wold not have admitted the writ petition. On perusel of the relevant papers in this case, including the affidavits filed by the contemnors, becomes very obvious that the

delinquents have not approached the court with clean hands.

Their submissions before the High Court are entirely different from what they have submitted to the Supreme Court. As I observed earlier that the amount of casualness and hasty, shown in the matter like this, where the State Assembly is figuring. the judges should have been more careful. Instead of that they treated the Assembly as an ordinary person without applying their mind. The casualness certainly reflected on the very style and functining of the Supreme Court. It is time that the courts should be stopped from interfering with the legislative proceedings to avoid any conflict between the Legislature and judiciary. I find that there is no other option left for this August House except to see that the earlier resolution is implemented in toto irrespective of the outcome of the writ petition filed in Supreme Court under art. 32 of the Constitution of India. Assuming that the Courts have inherent powers laid their own procedure in dealing with the cases coming before them in the process, they should not undermine the constitutional provisions.

The House is adjourned till 8-30 a. m. to-morrow.

(The House then adjourned at 11-40 a. m. to meet again at 8-30 a. m. on Friday, the 15th September, 1989.)

# ANNEXURE

## COMMITTEE OF PRIVILEGES

1989

(Eighth Legislative Assembly)

## THIRTEENTH REPORT

The case relating the Breach of Privilege against 3 N. G. Os Leaders on the Shouting of slogans in the Assembly premises on 16-3-1989 and non compliance of orders of Hon'ble Speaker.

Andhra Pradesh Legislature Secretariat,

Public Gardens, Hyderabad.

# CONTENTS


Pages

1. Personnel of the Committee of Privileges
2. Report

## LIST OF MEMBERS OF THE COMMITTEE OF PRIVILEGES FOR THE YEAR 1989 - 90.

Chairman :

1. Sri A. V. Suryanarayana Raju,
   (Hon'ble Deputy Speaker)

Members :

2. Sri Venna Nageswara Rao
3. Sri V. B. Sai Krishna Yachandra
4. Sri M. Anki Reddy
5. Sri K. Hanumantha Rao
6. Sri N. Ranga Swamy Naidu
7. Sri K. Ramachandra Reddy
8. Sri A. Chandrasekhar
9. Sri K. P. Konda Reddy
10. Dr. B. Sundara Rami Reddy
11. Sri S. Sambaiah
12. Sri Bodipudi Venkateswara Rao
13. Sri V. Narayana Rao
14. Sri Ch. Vidyasagar Rao
15. Sri M. Omkar

### LEGISLATURE SECRETARIAT :

1. Sri G. Venkatesan, Secretary
2. Sri A. V. G. Krishna Murthy, Joint Secretary.
3. A. Padmanabhan, Assistant Secretary.

# REPORT OF THE COMMITTEE OF PRIVILEGES

## INTRODUCTION :

I, the Chairman of the Committee of Privileges, having been authorised by the Committee at its meeting held on 12-9-1989 submit on their behalf this report on the question of breach of Privilege against 3 N.G.Os. Leaders on the shouting of slogans in the Assembly Premises on 16-3-1989 and also for non compliance of orders of Hon'ble Speaker.

## FACTS OF THE CASE :

On 17-3-1989 the Hon'ble Speaker referred to the incident relating to shouting of slogans by N.G.Os. against the Hon'ble Speaker and the Chief Minister in the Premises of Assembly on 16-3-1989. The Hon'ble Speaker has stated that (1) Sri B. Swaminadhan (2) Sri P. V. Ramanaiah and (3) Sri B. Mohan Reddy were responsible for slogan shouting by the N.G.Os. In the discussion that followed, all the floor leaders who participated in the debate vehimently condemned the behaviour of the N.G.Os. in shouting slogans within the precincts of the Assembly and expressed the view that the N.G.Os. Leaders should be directed to express their unconditional apologies for their behaviour in the precincts of the Assembly.

Accordingly Hon'ble Speaker fixed 11-30 a.m. on 21st March, 1989 as the date for the N.G.Os. Leaders to appear before the House for tendering their unconditional apology. The N.G.Os. Leaders were informed about this through Government. On the request of the N.G.Os. Leaders the above date was postponed to 27-3-1989 initially and later to 31-3-1989. Both Sri B. Swaminadhan, Sri P. V. Ramanaiah did not appear and only Sri B. Mohan Reddy appeared before the Hon'ble Speaker on 31-3-1989. He requested that any date after 6-4-1989 may be fixed to enable all the 3 N.G.Os. Leaders to appear before the Hon'ble Speaker for tendering their apologies.

As the N.G.Os. Leaders did not turn up to tender their apalogies before the House, before the House adjourned sine-die on 31-3-1989 the Hon'ble Speaker has referred the issue to the Committee of Privileges for enquiry and report as Prima-facie case is established against the above three N.G.Os. Leaders and directed the Committee to give its findings on the following issues :

1. Contempt committed by shouting slogans derogatory to the dignity of the Office of the Hon'ble Speaker in the precincts of the Assembly while the Assembly was in Session; and.

2. Failure on the part of the employees Leaders to appear before the Hon'ble Speaker when summoned.

FINDINGS OF THE COMMITTEE OF PRIVILEGES :

3.1. The Committee of Privileges at its meenting help on 24-4-1989 decided to call the 3 N.G.Os. Leaders to appear before the Committee at its next meeting.

3.2. The Committee of Privileges at its next meeting, held on 19th May, 1989 decided to give one more chance to the 3 N.G.Os. Leaders to appear before the Committee at its next meeting as Sri B. Mohan Reddy, one of the N.G.Os. Leaders did not appear on that day. The Committee was told that a near relation of Sri B. Mohan Reddy has expired and therefore he could not turn up along with the other two N.G.Os. Leaders.

3.3. The Committee of Privileges at its meeting held on 29th May, 1989 recorded the evidence of Sri B. Swaminadhan, President, T.N.G.Os. Association, Sri P.V. Ramanaiah, President, Andhra Pradesh N.G.Os. Association and Sri B. Mohan Reddy, General Secretary, State Teachers Union.

In their evidence they informed the Committee that they will take responsibility as Leaders of N.G.Os. Association for the shouting of slogans in the Assembly premises on 16-3-1989 by their members. They also stated that they expressed their regrets through news papers on the very next day for the incident which occurred on 16-3-1989.

The Committee noted that 2 postponements were taken for appearing before the Hon'ble Speaker i.e., once on 21-3-1989 and 27-3-1989. Finally, the Hon'ble Speaker has fixed 31-3-1989 and the N.G.Os. Leaders have requested for further postponement of time for their appearance on any date after 6-4-1989. The reasons for their inability to appear together before the Hon'ble Speaker were stated to be the death of the grand-mother of one Leader once and at another time, the participation of another Leader in the Conference of the All India National Federation in New Delhi which was fixed earlier etc.

When questioned why even the available members either one or two did not offer their apologies on the dates fixed by the Hon'ble Speaker, the N.G.Os. Leaders stated that it did not occur to them to offer apologies individually as they were under the impression that all the 3 Leaders should apologies together as the notice issued to them contained all the 3 names. It was never their intention to evade offering apologies and infact, they said in their Press Conference that they

were ready to offer their unconditional apologies. They further said that they had the highest respect to the Parliamentary Institution and they were ready to offer their unconditional apologies any time. The N.G.Os. Leaders further stated that they have taken up responsibility for the incidents that took place in the Assembly premises on 16-3-89 on behalf of the persons indulged in slogans shouting as Leaders of the Association and ready to offer their unconditional apology.

DECISION OF THE COMMITTEE :

4.1 At its meeting held on 17-7-1989, the Committee reviewed the evidence recorded in the case and came to the conclusion that the N.G.Os. Leaders have committed breach of privilege and contempt of the House on the following two counts :

1. By allowing slogans raised by the members of their Associations deregatory to the dignity of the Office of the Speaker in the Assembly Premises while the Assembly was in the session ; and
2. By their failure to appear before the Hon'ble Speaker to offer their apologies.

The Committee felt that coming in large numbers into the Assembly premises without proper permission, indulging in shouting slogans derogatory to the dignity of the Office of the Hon'ble Speaker and causing disturbance to the House while in session is a serious breach and contempt of the House Committed by the N.G.Os. The slogan-shouting N.G,Os., also tried to force their entry through the inner M.L.As. entry gate and banged the doors when closed by the watch and ward staff of the Assembly staff to prevent their entry. The N.G.Os. are educated and enlightened members of the society and they are expected to be disciplined lot and they are bound by conduct rules. But they violated their conduct rules, throwing away the principles of disciplines and have indulged in slogan-shouting in the Assembly premises where they are supposed to be more disciplined.

The Committee further opine that the reasons given by the employee Leaders for their failure to appear before the Hon'ble Speaker when summoned were far from satisfactory. The Committee felt if they were sincere in offering their apologies they could have availed of the opportunity provided thrice by the Hon'ble Speaker. The stand taken by the employee leaders that they thought all the three Leaders should offer their apologies together at one and the same time is also un-tenable. The Committee felt that by adopting tactics of procrastination they tried to avoid or evade offering their apologies. Their attitude, the Committee felt, shows nothing but their scant respect to the Parliamentary institution, which should be curbed.

Therefore, the Committee felt that the N.G.O. Leaders committed breach of Privilage and contempt of the House.

RECOMMENDATION:

The Committee recommended that the 3 N.G.O. Leaders namely:

1. Sri B. Swaminadhan
2. Sri P.V. Ramanaiah
3 Sri B. Mohan Reddy

may be directed to appear before the House to offer their unconditional apologies for the contempt commi ted by them at 9-30 A.M. on 16-9-1989. If they fail to turn up at the fixed time i.e, at 9-30 A.M. on 16-9-1989 even after receiving the orders of the House, they will be liable to be sentenced to undergo imprisonment for 7 days.

A. V. SURYANARAYANA RAJU,

Chairman,

Committee of Privileges.